సంపుటం 11 సంచిక 198

రిజిష్టర్ హెచ్. నెం 45 సితం 1925

గోలకొండపత్రిక

27--5--58 హైదరాబాదు మంగళవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

ధర్మవరం, కంచి, బెంగుళూరు, బెనారెస్
పట్టు చీరెలు
నూలు చీరెల కొరకు
ధర్మవరం సిల్క్‌హౌస్
జనరల్ బజారు సికింద్రాబాద్.
Publicity Arts

జీపుబోల్తాపడగా కౌన్సిల్ అభ్యర్థికిగాయాలు

హైదరాబాద్, మే 26. దక్షిణ తెలంగాణ స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా ఎగువసభ ఎన్నికలలో పోటీచేస్తున్న యూనస్ సలీం అసెన్యాయవాది భువనగిరిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా జీపుబోల్తాపడి గాయపడినారు. ఆ జీపులో మరినలుగురున్నారు. డ్రైవరు స్టీరింగ్ వీల్‌పై కంట్రోలును కోల్పోగా ఈ ప్రమాదం జరిగింది. సలీమ్ పాదంపైన గాయమైనది, వీరు భువనగిరిలో వైద్యసహాయం గైకొన్నారు. డాక్టర్ సలహాపై సలీం కొద్దిరోజులపాటు ఎన్నికల ప్రచారాన్ని వాయిదా వేసుకొన్నారు.

100873

ఆస్తిపన్ను హెచ్చింపును వ్యతిరేకిస్తూ 42 వేలమంది పిటీషన్లు

త్వరలో రాష్ట్రంలో 13 ప్రి - విస్తరణ బ్లాకులు

బల్వంతరాయ్ మెహతా కమిటీసిఫార్సులప్రకారం నెలకొల్ప ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మే 26

బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సుల ననుసరించి రాష్ట్రంలో త్వరలో 13 ప్రి-ఎక్స్టెన్షన్ (విస్తరణ) బ్లాకుల్ని ప్రారంభించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది. వ్యవసాయం, అధికాహారోత్పత్తి పట్ల ఈ బ్లాకులు అధిక శ్రద్ధవహిస్తాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లో యిట్టి బ్లాకుల్ని నెలకొల్పడం యిదే ప్రథమం. ఒక సంవత్సరం అయిన తరువాత అవి ప్రథమ దశ (ఎన్. ఇ. ఎస్.) బ్లాకులుగా మార్చబడును. అప్పుడువాటిలో ఒకోదానికి రు. 12 లక్షల ఖర్చు కేటాయించబడును ప్రథమ దశ బ్లాకులుగా మారడానికి తగు వాతావరణాన్ని ఈ విస్తరణ పూర్వబ్లాకులు కల్గిస్తాయి.

ఈ బ్లాకులలో ప్రతిదానికి ఒక బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్, ఒక ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (వ్యవసాయం), కొందరు గ్రామ సేవకులు ఉండి అభివృద్ధి పనులు చూసుకొంటారు.

దేశంలోని అభివృద్ధి కార్యక్రమాన్ని రెండు దశలుగా విభజించాలని బల్వంతరాయ్ మెహతా కమిటి సిఫార్సుచేసింది.

అక్కుళ్లు ఎగుమతిని నిషేధించాలి

లేకుంటే స్థానికంగా ధరలు పెరిగే ప్రమాదం ఉంది

కాకినాడ, మే 26

ఉత్పత్తిప్రాంతానికి అత్యవసరమైన అక్కుళ్ళు బియ్యం కేంద్ర ప్రభుత్వం తరపునా, ప్రయివేటు వ్యాపారుల చేతనూ రోడ్డుద్వారా కొన్ని ప్రదేశాలకు రవాణా చేయబడుతున్నది. ఈ దశలో అక్కుళ్లు ఎగుమతిపై నిషేధం అవసరం. లేకుంటే ధాన్యం ధరలు పెరిగిపోవచ్చు. ఇప్పటికే మణుగు అక్కుళ్ళు బియ్యం రు. 17.75 కు అమ్ముతున్నారు.

భారతప్రభుత్వప్రతినిధులు యింకా రెండో పంట బియ్యం కొనుగోలును ప్రారంభించలేదు. నల్లార్లు ఎగుమతి ధర రు. 33,75 గరికెసన్నాల ధర రు. 35.80 ఉంది. అనగా అరికంటాలు ధరపై రు. 2 75, రు. 3,50 ఎక్కువ.

కేంద్రప్రభుత్వంతరపునమే21వరకూ బొంబాయికి 4, చిత్రల్ పూర్‌కు 1, బెంగుళూరుకు 18, రాయిపూర్‌కు 2, పాట్నాకు 6, హైదరాబాద్‌కు 22, బొల్బిలికి 1, జడ్‌చర్లకు 1 వాగన్లు రవాణా అయినవి.

బకెట్ నీరు రెండణాలు

పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి

కలకత్తా, మే 26

నాడియా, మిడ్నపూర్, బంకురా జిల్లాలలో నీటికొరతపర్వడి బకెటు నీరు రెండణాల గొప్పున విక్రయించబడుతున్నది.

ఇక్కడ అధికవేడిమి వర్షాభావం వల్ల బావులలో నీరు ఎండిపోయినది. చెరువులలో గూడా ఇంకి పోయినది.

అత్యున్నతమైన
డ్రైక్లీనింగ్, డార్నింగ
మరియు డైయింగ్
ఫైషన్స్
ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

పరీక్షతప్పిన విద్యార్థుల దుండగ చర్యలు

మహబూబ్ కాలేజీ హైస్కూల్‌లో సంఘటన

సికింద్రాబాద్, మే 26

పరీక్షలలో తప్పిన సుమారు 300 మంది మహబూబ్ కాలేజి హైస్కూల్ విద్యార్థులు నేడు దుండగ చర్యలకు పూనుకొని సామగ్రిని విరగగొట్టారు.

పాఠశాల అధికారులు నేడు పరీక్షా ఫలితాలను వెల్లడిచేశారు. పరీక్షలలో తప్పిన విద్యార్థులు ఫలితాలున్న నోటీసు బోర్డుల్ని చించి స్పోర్ట్సుగదిలో ప్రవేశించి ఆటవస్తువుల్ని నాశనం చేశారు. ఆ తరువాత వారు సైన్సు లేబరేటరీకి వెళ్ళారు. అంతలో పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జి. హనుమంతరావునాయుడు పరివారంతో వచ్చి పరిస్థితిని చక్కబరిచారు.

ఇద్దరు విద్యార్థి నాయకులు అరెస్టు చేయబడినారు. ముగ్గురు పరారి అయినారు.

పోలీసులు సహాలానికి రాకుంటే లేబరేటరీలోని రసాయనిక పదార్థాలకు చాల నష్టం జరిగేదని చెప్పబడుతున్నది.

పరీక్షతప్పిన విద్యార్థులు ఈ పాఠశాలలో యిట్టి చర్యలకు దిగడం యిది రెండో సారి.

హెడ్ మాస్టర్‌ను యితరఉపాధ్యాయుల్ని విద్యార్థులు గేలిచేసి అవమానపరిచారు.

'కార్సికా వ్యవహారం నిస్సందేహంగాకుట్ర'

అందులో పాల్గొన్న అసెంబ్లీసభ్యుల్ని సస్పెండు చేసేఅధికారాల్ని కోరుతూ ప్రత్యేకబిల్లుప్రతిపాదన

ప్యారిస్ మే 26

ఫ్రెంచి రిపబ్లిక్‌పై కుట్ర జరిగిందని నిస్సందేహంగా చెప్పడానికి కార్సికాలోని సంఘటనలు తార్కాణములని యీవేళ ఫ్రెంచి జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఫ్రెంచిప్రధాని పీరిఫ్లిమ్లిన్ అన్నాడు. ప్రభుత్వం అకుంఠితంగా నిలిచి న్యాయబద్ధమైన రిపబ్లిక్ అస్తిత్వాన్ని నిలబెట్టడానికి అన్ని విధాలా ప్రయత్నించగలదని కూడా ఆయన ప్రకటించాడు.

కార్సికాన్ కుట్రలో పాల్గొన్న యేజాతీయ అసెంబ్లీ సభ్యుని గాని పదవినుండి సస్పెండుచేయడానికి అధికారమిచ్చే బిల్లును ఆమోదించాల్సిందిగా ఫ్లిమ్లిన్ జాతీయ అసెంబ్లీనిఅభ్యర్థించారు. కార్సికాన్ సంఘటనల వల్ల ఏర్పడిన పరిస్థితిని పార్లమెంటు ఎదుర్కొనవలసి ఉందన్న విషయాన్ని తాను స్పష్టం చేయవలసి ఉందని ఫ్లిమ్లిన్ పేర్కొంటూ కార్సికాలోని తీరస్థపట్టణం బాస్టియా నగరకౌన్సిల్ వారు ఫ్రెంచిప్రభుత్వానికే విశ్వాస పాత్రను తెలుపుతూ సందేశం పంపినట్లు తెలియజేయడంతో ఫ్రెంచి అసెంబ్లీలో హర్షధ్వానాలు మిన్నంటాయి. (ఈనగరంలో కూడా ప్రజారక్షణసంఘం ఏర్పాటయినట్లు నిన్నటి వార్తలు తెలిపాయి సం॥)

కార్సికాలో పరిస్థితుల తీవ్రతను దాచిపెట్టి ఉంచి ప్రయోజనంలేదని ఫ్లిమ్లిన్ అన్నారు. అల్జీరియాలో ఒక విధంగా ప్రతిష్టంభనం ఉంది. విప్లవానికి అనుకూలమైనవాతావరణంఉంది. ఈపరిస్థితుల్లో సైనికాధికారుల ప్రవర్తనను విచారించడానికి ఆ వాతావరణ దృష్టిని కొంత వినియోగించాం. కాని కార్సికాలో ఏప్రజాభిప్రాయాలూ లేకుండా ఒక్కసారి విప్లవదృష్టి పర్వడడం ఒకకుట్ర అనడానికి సందేహం ఏమీలేదు అని ఫ్లిమ్లిన్ అన్నాడు.

కార్సికా పరిస్థితుల్ని చర్చించేనిమిత్తము ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ నేడు అత్యవసర ప్రత్యేక సమావేశం జరిపింది.

కార్సికాన్ కుట్రలో పాల్గొన్న జాతీయ అసెంబ్లీ సభ్యుల్ని సస్పెండు చేసే అధికారాలను కోరుతూ ఫ్లిమ్లిన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును జాగ్రత్తగా ఆలోచించే నిమిత్తం ప్రత్యేక ఉపసంఘానికి అవకాశంయిచ్చేందుకు నేషనల్ అసెంబ్లీ సమావేశం ప్రధాని ఉపన్యాసానంతరం వాయిదా చేయబడింది.

జులైలో నాసిర్ యుగోస్లావియా పర్యటన

కైరో, మే 26

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమల్ అబ్దెల్ నాసిర్ జులై ప్రారంభంలోయుగోస్లావియ పర్యటనకువెళ్తారని నేడుకైరోరేడియో ప్రకటించింది

నడిరోడ్డుమీద పురుషుని కొట్టిచంపిన స్త్రీలు

గుంటూరు, మే 26

చిలకలూరిపేటలో మే 23వ తేదీన అన్నపురెడ్డి అంకయ్య అను వతడు రోడ్డు గుండా పోతుండగా మేక్ భాషం అను వతడు అతనిని పట్టుకోగా అన్నపురెడ్డి అంజమ్మ ఐదుగురు స్త్రీలు కలసి అతనినికర్రలతో తలపై కొట్టి చంపారని పోలీసువర్గాలద్వారా తెలుస్తున్నది.

చిరకాలకలహమే ఈచర్యకు కారణమని తెలుస్తున్నది.

(ఎ.ఎన్.ఎస్.)

మెహతా పాలకన్నా గవర్నరు రూల్ తగును

గవర్నర్ పాక్షికంగా వ్యవహరిస్తున్నారని శ్రీ సింగ్‌దేవ్

కటక్, మే 26

ఒరిస్సా రాజకీయ వ్యవహారాలలో గవర్నర్ నిష్పాక్షికంగా ప్రవర్తించడం లేదని పాక్షికంగా వ్యవహరిస్తున్నారని ఒరిస్సా శాసనసభలోని ప్రతిపక్షాలన్నీ ప్రకటించి గవర్నర్ అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తున్నాయని ఈవిషయమై రాష్ట్రపతే తగు చర్య తీసుకొనవలసి ఉన్నదని శాసనసభ ప్రతిపక్ష నాయకుడు ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ సింగ్ దేవ్ తాము శాసనసభలోను ఆవలను గణతంత్ర పరిషత్తి పి.ఎస్.పి.పొత్తుతో ప్రత్యామ్నాయమంత్రివర్గ నిర్మాణానికి కృషిచేయగలమని పత్రికాప్రతినిధులకు వివరించారు. ఈ రాష్ట్రంలో అధ్యక్షపరిపాలనను ఎవరూ కోరడంలేదనిఅంతమాత్రాన కాంగ్రెస్ మంత్రిమండలినే అధికారాన్ని కొనసాగించకోరడం లేదని వీరన్నారు. డాక్టర్ మెహతాబ్ పరిపాలనకన్న కొంతకాలం అధ్యక్ష పరిపాలన కొనసాగినా నష్టం లేదన్నారువీరు.

నగరంలోని 130 వేలఆస్తిపరులలో 73 వేలమందికే నోటీసులు

దేశంలో హయిద్రాబాద్ కార్పొరేషన్‌మాత్రమే 15శాతం మాత్రమే పన్ను వసూలుచేస్తున్నదని విలేఖరులగోష్ఠిలో మేయర్ కిషన్‌లాల్

నగరాభివృద్ధి పనులపై కమీషనర్ శాస్త్రీవివరణ

హైదరాబాద్, మే 26

ఈ సంవత్సరం ఆస్తిపన్నును కొత్తగా నిర్ణయించడానికి వ్యతిరేకంగా 42,762 మంది "అభ్యంతర పిటీషన్లు" యింతవరకు పంపించారనీ, మొత్తం 73,433 మందికి కార్పొరేషన్ యిట్టి నోటీసుల్ని పంపినదనీ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ నేడు విలేఖరులకు తెలియజేశారు

ఈ "అభ్యంతర పిటీషన్లు"ను త్వరితగతిని విచారించడానికి కార్పొరేషన్ ఏర్పాట్లు చేసిందని మేయర్ అన్నారు. పన్ను అక్రమంగా హెచ్చించబడితే సవరించ బడుతుందని ఆయన హామీయిచ్చారు.

పన్ను విధింపుకు కార్పొరేషన్ యిండ్లను నివాసగృహాలు, అద్దెకివ్వబడిన గృహాలు అనేవిధంగా విభజించిన దన్నారు. ఇంటి యజమానులే ఉంటున్న నివాస గృహాలపై పూర్వ పన్నుపై న్యాయమైన గరిష్ఠ శాతాన్ని నిర్ణయించాలని సంకల్పించబడింది. అద్దెకివ్వబడిన యిండ్లకువాస్తవమైన అద్దె ప్రాతిపదికపై పన్ను విధించబడుతుంది.

హెచ్చింపు ప్రస్తుత పన్నుకంటె ఆరురెట్లున్నదనీ, సక్రమంగా లేదనీ చాలమంది విజ్ఞప్తి చేశారని మేయర్ అన్నారు, అట్టి కేసులను విచారణలో సరిచేయగలమని మేయర్ హామీయిచ్చారు.

దేశంలో తక్కువ ఆస్తిపన్ను

భారతదేశంలో కేవలం 15 శాతం ఆస్తిపన్నునే వసూలుచేస్తున్న కార్పొరేషన్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఒక్కటేనని మేయర్ అన్నారు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం కనీసశాతం 15, గరిష్ఠశాతం 30 అని నిర్ణయించినది. ఈ చట్టంలోగల అవకాశంలో కనిష్ఠ శాతాన్నే కార్పొరేషన్ వసూలు చేస్తున్నది. కార్పొరేషన్ పన్నును హెచ్చిస్తున్నదనే దురభిప్రాయం కొందరిలో కలిగింది. కాని నిర్ణీతమైన 15 శాతానికి ఏ మాత్రం హెచ్చించబడలేదు.

భవనాల అద్దెలు యిటీవలి కొన్ని సంవత్సరాలుగా బాగా పెంచబడినవనడానికి సందేహంలేదని మేయర్ అన్నారు. ఆ అద్దెలనుబట్టి పన్నులపునఃపరిశీలన లోగడ 1948 లోనే జరిగింది. ఆ తరువాత అక్కడక్కడ మార్పులు జరిగినవి. అప్పుడు పన్నులు మొత్తం నగరంలో పెరిగినవి.

అప్పుడప్పుడు యిండ్ల అద్దెల్ని పరిశీలించి పన్నును సరిచేయడం అన్ని కార్పొరేషన్లలోనూ జరుగుతుందని అయనన్నారు. అందువలన ప్రస్తుతరివిజన్‌ను ఈదృక్పథంతో చూడాలి.

మొత్తం నగరములో 1,30,000 మంది ఆస్తిపరులున్నారని మేయర్ అన్నారు.

నిజాంఆస్తి పన్ను

నిజాం ఆస్తి పరిశీలన నాలుగేండ్ల క్రితం జరిగిందనీ ఏటానిజాంఆస్తిపన్ను క్రింద రు. 42000 యిచ్చారని ఒడంబడిక కుదిరినదని మేయర్ అన్నారు ఈ లోగా నిజాం చాలా భవనాల్ని విక్రయించారు. అయినా ఆపన్నును యిస్తున్నారు.

నగరంలో మూత్రశాలలు

ఈసంవత్సరంలో నగరంలో ఆరోగ్యాభివృద్ధి నిమిత్తం కార్పొరేషన్ అనేక మూత్రశాలల్ని నిర్మిస్తుందని కమీషనర్ శ్రీ సి ఎన్. శాస్త్రి అన్నారు.

మురికిపేటల నిర్మూలన

రు. 8 లక్షల ఖర్చుతో మురికిపేటల నిర్మూలన కొరకుపథకం మంజూరయినదని ఆయన వెల్లడిచేశారు. అందు కేంద్రప్రభుత్వం రు. 6 లక్షలిస్తుంది. కార్పొరేషన్ రు.2 లక్షలు భరిస్తుంది. రు. 4 5 లక్షల ఖర్చుతో వచ్చే నవంబర్‌లో ఫతేసుల్తాన్ లేన్‌లోని మురికిపేటల నిర్మూలనపని ప్రారంభించబడును.

తమ డ్రెయిన్లను నగర డ్రెయినేజీలో కలపజాలని వారికి ఋణాలివ్వడానికి కార్పొరేషన్ బడ్జెట్‌లో రు. 3 లక్షల్ని కేటాయించినదనీ, ప్రజా పారిశుద్ధ్యాల నిమిత్తం గ్రంథాల ధూలు, పార్కులు తెరవడానికి రు. 1 లక్షను కేటాయించినదనీ, ప్రజలు శుభ్రతాం విశాలాలతో ముందుకువస్తే తమ మొత్తం ఖర్చు చేయబడుతుందనీ కమీషనర్ అన్నారు.

ఫ్లై ఓవర్ పన్ను విషయమై ఉభయ నగరాల వ్యాపారులు చేసిన అభ్యర్థనలను సంయుక్త ఆక్షాయి కమిటీ పరిశీలనకు నివేదించడం జరిగిందని ఆయనన్నారు.

కార్పొరేషన్ రోడ్లను రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ ఉపయోగిస్తున్నందున రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వహాన్‌పై సర్‌చార్జిని వసూలు చేయవలసిన అవశ్యకతను గురించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని కమీషనర్ అన్నారు. (ఎ. ఎన్. ఎస్.)

నాగార్జున సాగర్‌డాం నిర్మాణం పూర్తిగా రాతితోనే

దీనివలన 40 లక్షల మిగులు

హైదరాబాద్, మే 26

ఎక్కువ ఒత్తిడి ఉండేచోట్ల కాంక్రీటు ఉపయోగించాలనే తొలి నిర్ణయానికి మారుగా నాగార్జునసాగర్ డాం మొత్తం రాతితోనే నిర్మించబడుతుంది,

దీనివలన మరో రు. 40 లక్షలు మిగులుతాయని ప్రాజక్టు అధికారుల ద్వారా తెలుస్తున్నది.

ఎక్కువఒత్తిడి ఉండేచోట్ల కూడ రాతిపని ఉత్తమమని యు. ఎస్. రిక్లమేషన్ బ్యూరో యిటీవల జరిపిన ప్రయోగాలు నిరూపించినవి.

(యు. పి. ఐ.)

అఖిల భారత మేయర్ల సమావేశం

జూన్ 6, 7 తేదీలలో హైదరాబాద్‌లో

హైదరాబాద్, మే 26

అఖిలభారత మేయర్ల మహాసభ జూన్ 6, 7 తేదీలలో హైదరాబాద్ జూబిలీహాలులో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభోత్సవం చేస్తారు.

దేశంలోని 16 గురు మేయర్లలో 12 గురు, చాల మంది డిప్యూటీ మేయర్లు ఈ సమావేశంలోపాల్గొంటారనిఆహ్వాన సంఘాధ్యక్షుడైనహైదరాబాద్ మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ నేడు విలేఖరులకు చెప్పారు.

వడదెబ్బకు 8 గురి మృతి

భగల్పూర్ జిల్లాలో ఒకే రోజున 4 గ్రామాలలో

పాట్నా, మే 26

మే 24వ తేదీన వడదెబ్బకు భగల్పూర్ జిల్లాలో ఏడుగురు చనిపోయినట్లు యిక్కడికి చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

అందు జగదీష్‌పూర్‌లో నలుగురు, నాథ్‌నగర్‌లో ఒకరు, మన్సూర్‌గంజిలో ఒకరు, చాలంద్‌లో ఒకరు చనిపోయారు.

వడదెబ్బ తగిలిన మరిద్దరిని నిన్న పాట్నా ఆసుపత్రిలో చేర్చగా వారక్కడ కోలుకొన్నారు. (యు-పి-ఐ)

తమ భూభాగాన్ని కాశ్మీరీయులు రక్షించుకోగలరు

శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

శ్రీనగర్, మే 26

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ మాట్లాడుతూ పాకిస్తాన్ మళ్ళీ కాశ్మీర్‌పై దాడిచేస్తే రాష్ట్ర ప్రజలంతా తమ రక్తాన్ని ధారపోసి తమ భూభాగాన్ని రక్షించుకోగలరన్నారు. కాశ్మీర్‌లో ఏ భాగంపై దురాక్రమణ జరిగినా అది భారత దేశంపై దురాక్రమణగానే భావించబడుతుందని ఆయనన్నారు.

పాకిస్తాన్ యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ వస్తున్నదనీ, పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం పొడచూపి కాశ్మీర్ సమస్య పరిష్కారానికిదోహదం చేయగలదని ఆశిస్తున్నాననీ ఆయన అన్నారు.

క్షయచికిత్సకై యీయేడు పదిలక్షల కేటాయింపు

రాష్ట్రాలన్నింటాకలిపి వెయ్యిపడకల ఏర్పాటులో సగం ఖర్చు కేంద్రంచే భరింపు

న్యూఢిల్లీ, మే 26

ఈ సంవత్సరం క్షయవ్యాధి గ్రస్తులకు సుమారు వెయ్యి వంటరి పడకలను ఏర్పాటు చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఇందు నిమిత్తం 10 లక్షలు కేటాయించబడింది.

1957–58 లో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు 1448 ఒంటరి పడకలను ఏర్పాటు చేయడానికి ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రాల వారీగా పడకలు ఇలా కేటాయించబడినాయి:

ఆంధ్రప్రదేశ్ 240, మద్రాసు 198 కేరళ 150, పశ్చిమ బెంగాల్ 500, బిహార్ 220, రాజస్థాన్ 40, ఉత్తర ప్రదేశ్ 50 మైసూరు 50, పశ్చిమ బెంగాల్, బీహార్ ప్రభుత్వాలు తమకు కేటాయించబడిన పడకలన్నీ ఏర్పాటు చేశాయి. ఆంధ్రప్రదేశ్ 165 పడకలను, మద్రాసు 60 పడకలను ఏర్పాటు చేశాయి.

దీర్ఘకాలిక కాలములో వివిధ రాష్ట్రాలలోని ఆసుపత్రులలో 4 చేలు ఒంటరి పడకలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది యీ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వాలకు పునరావృత్తం కాని వ్యయంలో సూటికి 50 వంతులు కేంద్రధనసహాయం చేస్తుంది. అయితే చేసేధనసహాయము తల ఒకటింటికి 1250 రూపాల పరిమితికి లోబడి ఉంటుంది.

క్షయ చికిత్సా కేంద్రాలు

భారతదేశంలో క్షయ నిరోధక కృషికి అవసరమైన సిబ్బందిని సమకూర్చడానికి వివిధ తరగతులకు చెందిన కార్యకర్తలకు శిక్షణ యివ్వడానికి, వ్యాధి నిదానం, నిరోధాలకు ఆధునిక పద్ధతులను ప్రదర్శన పూర్వకంగా వివరించడానికి 15 శిక్షణ ప్రదర్శన కేంద్రాలస్థాపనకు ఒక పథకం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడింది. ఎక్సరే పరికరాలకు, ప్రయోగ కేంద్రాల పరికరాలకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో కేంద్రానికి 2 లక్షల రూపాయలు యివ్వగలదు. మిగిలిన మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వాలు భరిస్తాయి.

చికిత్సానంతర పునరుద్ధరణ కేంద్రాలు

క్షయ వ్యాధివచ్చి నయం అయిపోయిన వారి నిమిత్తం చికిత్సానంతర పునరుద్ధరణ కేంద్రాలను నెలకొల్పడానికి మద్రాసు పశ్చిమ బెంగాలు, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలు రూపొందించిన ప్రతిపాదనలను ఇండియా ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ విషయమై ఆంధ్ర, బొంబాయి ప్రభుత్వాలు పంపే ప్రతిపాదనలకోసం కేంద్రం నిరీక్షిస్తోంది. న్యూఢిల్లీ క్షయ వ్యాధి కేంద్ర సహకారంతో న్యూఢిల్లీలో ఒక పునరుద్ధరణ కేంద్రం నిర్మించబడుతోంది. దీనిక్రింద పునరావృత్తం కాని వ్యయం సుమారు 9 లక్షలు అవుతుందని అంచనా వేయబడింది ఏటా పునరావృత్తమయ్యే వ్యయ రు. 1.5 లక్షలు ఉంటుంది. ఈ ఖర్చు యావత్తు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది,

పార్టీని నడిపించలేని నాయకత్వం

ప్రజా సోషలిస్టు పార్టీలోని పరిస్థితిపై మహాసభలో పలువురు సభ్యులవిమర్శ

పూనా, మే 26

ప్రజా సోషలిస్టుపార్టీ నాల్గవ వార్షిక మహాసభ నేడు రెండవ రోజున సమావేశమైనప్పుడు పార్టీ నాయకత్వం సక్రమంగా లేదనీ, దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధసమస్యలపట్ల నాయకత్వం పార్టీకి స్పష్టమైన ఆదేశాలు యివ్వలేకపోతున్నదని పలువురు సభ్యులు విమర్శించారు.

మహాసభముందున్న ప్రధానతీర్మానానికి 14 గురు ప్రతినిధులు 15 సవరణలు ప్రతిపాదించారు. ఈ సందర్భములో ప్రసంగించిన సభ్యులు పార్టీ ఈ అనిశ్చిత వైఖరి సభ్యులలోనేగాక ప్రజలలోకూడా అయోమయ స్థితిని కల్గిస్తున్నదని పేర్కొన్నారు. 2 సంవత్సరాలక్రితం పార్టీ చీలిపోయిన నాటి నుండీ ఈవైఖరి ఉన్నదన్నారు.

విపరీత వర్షాలవలన పార్టీ సాయింత్రం సమావేశానికి అవరోధం కల్గింది. ఆచార్య నరేంద్రదేవ్ పెండాల్‌లో బహిరంగసమావేశాన్ని ఏర్పాటుచేయడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి. వర్షంవలన కొద్దిసేపటిలో ఆపెండాల్ నేలపై ఒక సరస్సువెలిసింది.

అందువలన ప్రధాన తీర్మానంపై చర్చ రేపు ఉదయానికి వాయిదా పడింది.

పరుగు పందెంలోరికార్డు నెలకొల్పిన భారతీయుడు

టోక్యో మే 26

400 మీటర్లను 46.6 సెకండ్లలో అధిగమించి భారతదేశానికి చెందిన మిల్కాసింగ్ ఆసియాపరుగుపందెంలో కొత్తరికార్డును నెలకొల్పారు. అంతకు ముందు కంజి అకాజి (జపాన్) 48.5 సెకండ్లే రికార్డుగా ఉండేది.

అల్జీరియాకు ఫ్రెంచి సేనలు

అల్జీర్స్, మే 26

ఫ్రెంచిసేనలు నేడు మార్సిల్సునుండి యిక్కడికి వచ్చినవి.

అల్జీరియాలోని ఫ్రెంచి సైన్యాధిపతి ప్రతినిధి లాకెరాయ్ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ ప్రస్తుత అల్జీరియా ప్రభుత్వం కమ్యూనిజానికి ప్రత్యామ్నాయ మైనదనీ, మరో మార్గం లేదనీ అన్నారు.

ఫ్రాన్సు "దాగుడుమూతల" వైఖరి ఈ పరిస్థితికి కారణమనీ, ప్రజలు మమ్ము బలపర్చడంగాని, కమ్యూనిజాన్ని వరించడంగాని చేస్తున్నారనీ ఆయని పేర్కొన్నారు.

14 గురు పొగాకు కార్మికుల అరెస్టు

గుంటూరు ఫ్యాక్టరీ ముందు పికెటింగ్ జరిపిన ఫలితం

గుంటూరు, మే 26

జాతీయ పొగాకు కంపెనీకి చెందిన 14 గురు కార్మికుల్ని నిన్న పాయింత్రంనుండి యిప్పటివరకూ అరెస్టు చేశారు, వారు ఫ్యాక్టరీ ముందు పికెటింగ్ జరుపుతూ ఇతర పనివారులోనికి వెళ్ళకుండా నిరోధించారు.

పొగాకు నిల్వలు తగ్గిపోయినందున 900 మందిని తొలగించి వేయడానికి మేనేజిమెంటు నిర్ణయించిన ఫలితంగా ఉద్యోగ భద్రతకొరకు కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీ కార్మికులకు కాంగ్రెసు, పి. ఎస్. పి. కమ్యూనిస్టుల అధీనంలోగల మూడు యూనియన్లున్నవి. ఈ సమస్యపై మూడు సంఘాలూ ఏకమైనవి.

మేనేజిమెంటు-కార్మికుల మధ్య సమన్వయాన్ని సాధించడానికి జిల్లా కలక్టర్ పాయ్ విఫల ప్రయత్నం చేశారు.

సత్యాగ్రహంచేసి తమలో 400 మంది అరెస్టు కాగలమని కార్మికులు అంటున్నారు.

ముజఫర్ పూర్‌లో హోమియో కాలేజి రాష్ట్రపతిచేతంకు స్థాపన

పాట్నా, 26

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ బైలులో నేటిఉదయం యిక్కడికి వచ్చారు. గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు ఘనస్వాగత మిచ్చారు. అక్కడనుండాయన స్టీమర్‌పై ముజఫర్పూర్ వెళ్ళి రాయబహాదుర్ సాహా హోమియోపతి కళాశాలికు శంకుస్థాపనం గావించారు. తిరిగి సాయంత్రం పాట్నాకుచేరుకొన్నారు.

బీహార్ శాసనసభలో నేడు ప్రధాన నాయకుడు ఎస్. కె. డాంగే మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. ముఖ్యమంత్రిశాసనసభపట్ల గౌరవంలేదని బడ్జెట్ సమావేశానికి సరిగా హాజరు కాలేదనీ మంత్రులు తాలూకాలు, జిల్లాలకు ప్రత్యేక సొలభ్యాల కల్గించి ప్రతిఫలం పొందుతున్నారనీ ఆయన ఆరోపించారు. చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

రైతులకు తరుణంలో అవసరమైనంత ఋణసహాయం

మౌంటు ఆ[illegible] సమావేశంలో సూచనలు

మౌంటుఆబూ, మే 23

రైతులకు తరుణంలో చాలినన్ని ఋణసౌకర్యాలను కల్పించడానికి పీసుబోరసు తన్యలనుసరించి సమాజ వికాస కార్యక్రమ వ్యవహారాల జాతీయ మహాసభ ప్రాథమిక సమావేశంలో చర్చించబడ్డాయి. ఉత్పత్తుల పెంపుదల ఒక్కటే ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించ గలదని గుర్తించబడింది. సహకార సంస్థలకు అవసరమయిన పెట్టుబడికి కేంద్రీకరణ సరఫాలని, స్వల్పకాలిక తరగతులు నిర్వహించబడాలని సిఫారసు చేయబడింది. శ్రీ వి. టి. కృష్ణమాచారి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రతిగ్రామానికి ఒకసహకారసంఘం వుండాలనీ, ప్రతిఅభివృద్ధి కేంద్రానికి ఒకపశువైద్య కేంద్రం వుండాలనీ, సమోదుచేయించుకున్న పశువుల పెంపకందార్లకు పన్నిడీలు, బుడాలుఇవ్వాలనీ, మంచినీటి సేవలపరిశ్రమను అభివృద్ధిచేయాలనీ, వ్యవసాయోత్పత్తులను పెంపొందించాలనీ, ఈ సమావేశములో సూచించబడింది.

గ్రామ పంచాయతీలు, సహకార సంఘాలను వెలుగొల్పి ప్రజలకుసహాయం యంచేయాలని ఈ సమావేశం సిఫారసుచేసింది.

హైద్రాబాదు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శాస్త్రి వైద్య వాచస్పతి. ప్రపంచ ప్రఖ్యాత పొందినవారు.

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు

హైద్రాబాదు నందు 27 వ తేదిన ఉ. 8-30 గం. నుండి 12-30 వరకు. & సా. 4-0గం. నుండి 7-30 వరకు.

షాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5521) నందు కలిసి సంప్రదించవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి.

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారు చేయబడినది.

రీర్తువ్యాధుల నిర్మూలనకు

మలబద్ధము, అతిమూత్ర వ్యాధి, మతిమరుపు, నెత్తురు కెడిపోవుట, అజీర్ణవ్యాధి, మొలలు, లోరకాళ్లు, ఉబ్బసము మొదలగు వ్యాధులకు అమోఘమైన మందు

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము.

వివరములకొరకు సంప్రదించండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

29-5-58

(గురువారం) గొప్ప విడుదల

యస్. పి. పిక్చర్స్ వారి

* మేరా *

తారాగణం:

అశోక్‌కుమార్, జానీ వాకర్, రణ్‌ధీర్, నళినిజైవంత్, మదన్ పురి, ఓంప్రకాష్.

సంగీతం: మదన్ మోహన్.

దర్శకత్వం: శక్తి సామంత్.

మనోహర్ - సికింద్రాబాద్.

శ్రీరాం పిక్చర్స్ రిలీజ్

Trupix.

[illegible] నెం. 8-58 [illegible] సం. 12-92

రా. వ. 7-14 [illegible] 6-43 వరకు.

(శాలివాహన శకము: 6-3-1880)

1959 మే 27 మంగళవారము.

ఆర్యుడనగా

"ఆర్యుడు అనగా ఉదారుడు, దాత అని అర్థము. కనుక ఆర్యభూమి నివాసులయిన మనము ఉదారులముగా నుండవలెను. ఆర్యుడు కృపణుడుగా నుండజాలడు..."

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 మే 27

మంగళవారము

పాండిచేరీ వ్యవహారాలు

చిరకాలము ఫ్రాంచివారి అధీనములో నున్న తరువాత (భారతదేశానికి స్వాతంత్ర్య ప్రాప్తికలిగిన కొన్ని సంవత్సరాలపిమ్మట) పాండిచేరిరాష్ట్రము స్వతంత్ర భారత యూనియన్‌కు ఫ్రెంచి ప్రభుత్వముచేత అప్పగించ బడినది. ఇందుకొరకు చాల ప్రయత్నము జరుగవలసి వచ్చినది. పాండిచేరిపైన అధికారము భారత ప్రభుత్వానికి అప్పగించి, ఫ్రెంచివారు వైదొలగినారు. కాని ఇంకను ఫ్రెంచిపార్లమెంటు యీ అప్పగింతకు ఆమోదముద్ర వేయలేదు. ఈ ఆమోదముద్ర లాంఛనప్రాయమైనది మాత్రమే. కాని ఫ్రెంచి ప్రభుత్వము దీనిని గురించి ఆలస్యముచేయుచున్నది. ఇంకను యీ విషయమై యెక్కువ ఆలస్యము జరుగక లాంఛనప్రాయమైన యీ ఆమోదముద్ర కూడ త్వరలోనే వేయబడుట మిక్కిలి అవసరము.

ఈమధ్య పాండిచేరీ ప్రభుత్వ వ్యవహారాలలో కొన్ని క్లిష్ట సమస్యలు ఉద్భవించినవి. పాండిచేరీలో పూర్తిగా శాసనసభకు బాధ్యతవహించు ప్రభుత్వము లేదు. అక్కడ పరిపాలన కౌన్సిలర్లద్వారా జరుగుచున్నది. ఈ కౌన్సిలర్ల వర్గమునకు మన రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలేదు. ఒక విధముగా యీ కౌన్సిలర్లు సలహాదారులని చెప్పవచ్చును. కమిషనర్‌కు వీరు పరిపాలనలో సహాయముచేయుచు, సలహాలనీయవలసియుండును. ఈ కౌన్సిల్‌లో ఆరుగురుసభ్యులు కలరు. 1956 లో భారతప్రభుత్వ ప్రజాప్రతినిధి చట్టము ప్రకారము జరిగిన ఎన్నికల ఫలితముగా యేర్పడిన శాసనసభచేత యీ కౌన్సిలర్లు ఎన్నుకోబడినారు. కాని గడచిన రెండు మూడు సంవత్సరాలలో యీ విధముగా ఆ[illegible]నుండి యెన్నుకోబడిన యీ కౌన్సిలర్లు వ్యవహరించిన విధానమునుగమనించగా, పాండిచేరి అసెంబ్లీలో అధిక సంఖ్యాకపక్షమైన కాంగ్రెస్‌లో గర్భకత్వాలు అధికముగా కలవని వెల్లడి అగుచున్నది. ఈ మధ్య [illegible] కాలమునుండి వివిధ [illegible] శాసనసభా పక్షములలో యీవిధాలు పెచ్చుపెరిగి, పైకి పొంగినవి. ఈ ప్రభావము పాండిచేరి రాజకీయాలమీ[illegible]

[illegible] వివరము

[illegible] 7-14 [illegible] 6-43 వరకు.

(శాలివాహన శకము: 6-3-1880)

1959 మే 27 మంగళవారము.

[illegible] తగినంత మెజారిటీ యున్నప్పటికిని పాండిచెరిలోని కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీనామా యిచ్చుట జరిగినది. ఈ రాజీనామాలకు కారణము ఆంతరంగిక విభేదాలేనని నిస్సందేహముగా [illegible] వచ్చును. పాండిచేరిలో ఒక సుస్థిర ప్రభుత్వము కొంతకాలము పరిపాలనను [illegible]గా నిర్వహించి, వివిధ సమస్యలను సమర్థవంతముగా పరిష్కరించవలసినఆవశ్యకత అత్యధికముగా కలదు. ఈ పరిస్థితులలో కాంగ్రెస్ పక్షములోని విభేదాల ఫలితముగాచేసిన యీ కౌన్సిలర్ల రాజీనామా కాంగ్రెస్ పక్షానికి కళంకము తెచ్చునదిగా నున్నది.

పాండిచేరీ చాల చిన్న రాష్ట్రము; ఇక్కడి జనాభా రెండున్నర లక్షలకన్నమించదు. మన దేశములోని కొన్ని పెద్ద మ్యునిసిపాలిటీలకన్న పాండిచేరి చిన్నదని చెప్పవచ్చును. చిరకాలము పరదేశ పరిపాలనక్రింద నున్న పాండిచేరి ఇటీవలనే స్వాతంత్ర్యము పొందినది. ఇంకను ఫ్రాంచి పార్లమెంటు ఆమోదము పాండిచేరి స్వాతంత్ర్య ప్రాప్తికి లభించలేదు. ఇటువంటి పరిస్థితులలో పరస్పర విభేదాలను, గ్రూపుతత్వాలను, ముఖ్యరాజకీయాలను పురస్కరించుకొని, కమిషనర్ పరిపాలనకు అవకాశము కలిగించుట సమంజసముగా లేదు. పాండిచేరిలో పరిపాలనను సమర్థవంతముగా నిర్వహించవలసిన అవశ్యకతకలదు. పాండిచేరిలో పార్లమెంటరీ ప్రజాస్వామికానికి తగిన వాతావరణము కలిగించి, పార్లమెంటరీ వ్యవస్థకు అనుగుణముగా ప్రభుత్వమును నిర్వహించవలసిన అవశ్యకత కలదు. ఈ విషయమై తగిన శ్రద్ధను తీసుకొనవలసిన కర్తవ్యము భారత ప్రభుత్వము మీదకలదు. పాండిచేరీ కాంగ్రెస్ నాయకులు దేశక్షేమము మరియు తమ రాష్ట్ర అభ్యుదయమును గమనించి, ఆత్మపరీక్ష గావించుకొని క్రమశిక్షణను పాటించి కర్తవ్య పరాయణులు కావలసిన ఆవశ్యకత కలదు.

పి.డబ్ల్యు.డి. వర్క్‌షాప్ పనివారల డిమాండ్లు

[illegible] 31 న పి.డబ్ల్యు.డి. అధికారులచే పరిశీలన

హైద్రాబాద్, మే 28

పి.డబ్ల్యు.డి. వర్క్‌షాప్ పనివారల చేతనపై డిమాండ్లగూర్చి చర్చించుటకు ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ వి. నరసింగరావు ఈ నెల 31 వ తేదిన పి.డబ్ల్యు.డి. చీఫ్ ఇంజనీరు మరియు వర్క్‌షాప్ సంఘ అధ్యక్షులు మహాదేవ్ సింగ్ పి.డబ్ల్యు.డి. సెక్రటరీల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

తెలంగాణా రాజకీయ బాధితుల కన్వెన్షను

ఆగస్టులో జరుపుటకు కమిటీ ఏర్పాటు

హైద్రాబాద్, మే 23

తెలంగాణాలోని రాజకీయ బాధితులకు భూములను, గ్రాంట్లను ప్రభుత్వంనుండి కల్పించి ఆర్థికంగా తోడ్పడే ఉద్దేశంతో తెలంగాణా రాజకీయ బాధితుల కమిటీ ఒకటి గత శుక్రవారం ఇక్కడ ఏర్పాటయినది. అందులో రాజకీయ బాధితులకు సహాయం చేయుటకు ఒకచట్టంకలదు. కాని తెలంగాణాలో అట్టి శాసనమే లేదు. 1939 మరియు 1942 ఇంకా 1947 పోరాటాలలోపాల్గొన్నవారికి ఈకమిటీలో ప్రవేశంకలదు. దీనికి కన్వీనర్ ప్రముఖ యాత్రికుడు హైద్రాబాద్ నగరంలో ఆగస్టులో తెలంగాణా రాజకీయ బాధితుల కన్వెన్షన్‌ను జరుపనిర్ణయించినది.

21వ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ విద్వద్వైద్య మహాసభ

ఆయుర్వేదాచార్య, ధన్వంతరి [illegible] ప్రసంగాచార్య, ఎం. వీ. గారి అధ్యక్షోపన్యాసము

మోపిదేవి, మే 23

"ఈనెల 25 నుండి 27 వరకు జరుగుచున్న ఆంధ్రాయుర్వేద పరిషత్ మహాసభలందు శ్రీ ధన్వంతరి రాజా సమాజార్య అధ్యక్ష ప్రసంగములో ఈ విధంగా తెలిపారు:—

భారతావని యందివుడు ఆయుర్వేదము దొడ్డ జనసామాన్యమున గౌరవాసక్తులు హెచ్చుచున్నవి. ప్రభుత్వము వారు దీనిని గుర్తించక, వారి దృష్టినంతయు పాశ్చాత్య వైద్యకశాస్త్రమువైపే మరల్చి, ఆయుర్వేదవైద్యమువైపు సన్నచూపుచూచుచున్నారు ఇట్టి ప్రమాదమును వారు గుర్తించునట్లు చేయుటకు పరిషత్తువారు ప్రయత్నించవలెను. ప్రభుత్వ మువారి వైఖరి "పిచ్చి పోవిడి పెండ్లికాదు, పెండ్లి కాదిది పిచ్చిపోద"మ లోకోక్తి నమరించి యున్నది. ఆయుర్వేద ప్రభావమును పూర్తిగ తెలియజేయు సదవకాశము లేనందున, ప్రజలలో ఆయుర్వేద విషయమున కొంత ఔదాసీన్యము కన్పట్టును. సర్వాంగ సంపూర్ణమగు చికిత్సాలయము లున్నచోట, జనులు గుంపులు గుంపులుగా వాయుర్వేద చికిత్సాలయముల నాశ్రయించుచుండుటయే దీనికి తార్కాణము. లెంగుబూరును, జామ్‌నగరమును, చికిత్సా ప్రాధాన్యతయులగు వైద్యులవద్దను జనులు మూగుచున్నారు. అన్యవస్తువులలో కుదురని వ్యాధులు ఆయుర్వేద వైద్యులచే కుదుర్పబడుచుండుట, ప్రతిగ్రామమునను జరుగు సంఘటనలు. ఇట్టిపెద్ద ప్రభుత్వమువారు యుక్తరీతిని ఆయుర్వేద ప్రతిభను గుర్తించకుండుటకు కారణము వైద్యజనములోని ఐక్యతయు, వారి విద్యావిధానము, సదవధి, సామాజిక దక్షత, వైశిష్ట్యము, సమగ్రముగ లేకుండుటయే. వైద్యుడు కేవల కళావైభవము మాత్రము కలిగి, పరతంత్ర ప్రావీణ్యమును, సంఘములో భద్రలోకత (అనగా పెద్దమనిషితనము) లేకున్న సమాజమున నతడు మాన్యుడు గాజాలడు. వేర్పరియైన మంగలి, చాకలి, వంటలవారు ఇత్యాదులవలె నుపయోగకరి కావచ్చును. సర్వజనముల మన్నన కు అభిమానమునకు పాత్రుడు కానేరడు. అందుచే పాశ్చాత్యవైద్యులకు వలె ఆయుర్వేద వైద్యులకు కూడ, పువారి రూపకమగు విస్తృత విద్యాసంపన్నత అవసరమగు పాహిత్య, వ్యాయ, పౌరనీతి, వక్తృత్వ ఇత్యాది శాస్త్రములయందు తగినంత పరిచయము కలిగిన తరువాత ఆయుర్వేద శాస్త్రమున ప్రావీణ్యము సంపాదించిన వ్యక్తి లోకమాన్యుడగును. ఈ పరిపత్తువారు దీని కనువగు విద్యాప్రణాళికను రచించి, ఆయుర్వేదమున ప్రవేశించు వారికొక్క కనిష్ఠ విద్యావిధానమును నిర్ణయించవలెను. ఇట్టి నియమములేక ప్రాకృతులందరును చికిత్సకులయందు చేతనే ఆయుర్వేదమునకు ఈనాడు దురవస్థ వట్టియున్నది.

రెండవ గమనార్హమగు విషయం, ఆయుర్వేద విద్యావిధానమునుసులభరీతిని బోధించగల పుస్తకములు లేవు. మూలములగు సంస్కృత పుస్తకములనపేక్షించకయే దేశభాషల యందే అష్టాంగములను చేర్చుకొను అనుకూల్యము నీ పరిషత్తు కల్పింపవలెను శారీర రచనా, శారీర క్రియా తంత్రములను, పండితులందరు గుర్తించగలరీతి, నిర్ణయించి, శరీరావయవములను, రసరక్తాది ధాతువులను, క్రియలను, పాఠకులకు మనకు సువ్యక్తమగు రీతి, సులభగ్రాహ్యమగు శైలిని రచించి మానవ శరీరతత్వమును కావ్యపాత్రములో నుంచినట్లు, ఆ గ్రంథములలో నిబంధించి, పాఠకులకు ప్రసాదించవలెను. అవసరమైనంతవరకు ఆయుర్వేదమున కవిరుద్ధమగు పాశ్చాత్య తంత్రములలోని అంశములను పొందుపరచుట లాభకరము. ఈ పరిషత్తుగాని తత్సదృశ సంస్థలుగాని, లేక ఇవన్నియు కలిసిగాని, ఒక మహావిద్యాలయమును స్థాపించి అందు ఈ ప్రణాళిని, ఈ పాఠ్యపుస్తకములను అనువర్తింపజేసి, ఆదర్శ ప్రాయమగు నాయుర్వేద విద్యాపీఠమును లోకమునకు చూపించవలెను. అట్టి మార్గ నిర్దేశము ఈ సంస్థయొక్క కర్తవ్యము వెంటనే ఆలస్యముచేయక ప్రారంభించ కాలము ఆసన్నమైనది. "ఆలస్య మవ, కం విషం" అని యింకనాలస్యముప్రమాదికము మాత్రముగాక అనర్థకమునగును. ఒక విద్యాలయం స్థాపించిన అనుసంధికముగ చికిత్సాలయమును, పరిశోధనా కేంద్రమునుస్థాపించుట, సులభమును, అనిశ్చితముగూడ నగును.

సమావేశమున కార్యకర్తలైనవారు నాకు రెండు విషయములగూర్చి ప్రస్తావించునట్లు సూచించిరి. అందు నొకటి రసరక్తముల వివరణము. రెండవది, 'ఆయుర్వేదమున పరిశోధనము సాధ్యమా, అయినచో రెట్లు'అనునవి.

రసరక్త వివరణము

"రస, రక్తాది వివరణ విషయమున చరక సుశ్రుతాలే మన కాధారగ్రంథములు. సప్తధాతువులలో మొదటిది రసము. ఇది అన్నపానముల పరిణామ రూపమైన ద్రవము. ఇది శరీరమున రసవహనాడుల ద్వారా ప్రవహించి, హృదయమునాశ్రయించి, శరీరమును పోషించును. ఇదియే యకృత్ప్లీహాల యందు దేహ రంజక పిత్తయుక్తమై రక్తముగా పరిణమించి, రక్తవహనాడులద్వారా సకల శరీరమును కేదార కుల్య న్యాయమున పోషించి, మాంస, మేద, అస్థిమజ్జా, శుక్ర ధాతువులను పెంపొందించును. అందుకే రక్తమునకు జీవధాతువని పేరు. త్రిదోషములుగూడ రక్తగతములై శరీరమున ప్రవహించి, దేహ ధాతుమలములు పోషించి, దేహధారణమును చేయుచున్నవి.

"రస"ము "సృ" ధాతువునుండిపుట్టినది. సరతీతి రసః ప్రాకృతవది, ప్రవహించునది గాన రసమనిపేరు. దీనితో రక్తాణువులగు రంజకపిత్తము మిళితమగుటచే రక్తమనబడుచున్నది. ఈ రసమురక్తయుక్తమై దళమహామూలమగు హృదయము నాశ్రయించి అందుండి సర్వ శరీరమున ప్రవరించిఅన్య ధాతువులనుపోషించి, మనజని ప్రాణధారణము చేయును. ఇట్లు రసరక్త, వాత, పిత్తములను శరీరమంతయు ప్రవరింపచేయు నిరలు ఏడు నూర్లు (700) సుప్రసిద్ధ వాక్య మిట్లున్నది. "సప్తసిరా శతాని భవన్తి యాభిరిదం శరీర మా రామ ఇవ జలమాహరిణీభిః, కేదార, ఇవ కుల్యా భిరుపస్నేహ్యతే అనుగృహ్యతే చ ఆ కుంచన ప్రసారణాదిభిర్వి శేషైః॥"

ఈ రస రక్తములు ప్రవరణమును పాశ్చాత్యుడయిన హార్వీ కనిపెట్టినట్లు పాశ్చాత్యశాస్త్రజ్ఞులు చెప్పుకొందురు. ఇదియే 15 వ శతాబ్దమునకో జరిగినదని. కాని వేనకువేల యేండ్లక్రిందటనే చరకసుశ్రుతు లీ వైశాక్యమును చెప్పియున్నారు. రక్తము కేవలము రక్తవాహి వాహికలలోనే ప్రవహించుట గాదు. "కేదార మివకుల్యాభిః" అనుటచే ఒకధాతువునుండి మరియొక ధాతువునకు రక్తము ఒక మడి నిండినప్పుడు చుట్టుగల మళ్ళలోనికి తడి ప్రాకురీతి ప్రాకును. అందుచే రక్తవహనాడులు, వాహికలు ఇనుపనాడులవలె గాక పరమసూక్ష్మమగు సౌక్ష్మ్యము గలవి. అందుచే వాటులనుండి ప్రక్కలమన్న ధాతువులకు రక్తము లూరుచుండుమ. ఇంకటి సూక్ష్మజ్ఞానము రసరక్తముల ప్రసార విషయమై మనపూర్వప్రాజ్ఞులైనఋషులుపరిశీలించియుండుటఆశ్చర్యకరము. వారు మంత్రదృష్టులగుటచేత ను, అపరోక్ష జ్ఞానము, సమాధి జ్ఞానము గలవారగుటచేనిట్లు, అత్యాధునికమగు శ్రేష్ఠమగు శరీర జ్ఞానము కలిగియుండిరి. ఈ విషయమింతటితో విరమించి, రెండవదగు పరిశోధన విషయమును కొంత పరికింపవగును.

పరిశోధన

సుశ్రుతములో భగవాన్ ధన్వంతరి ఆయుర్వేదోక్త యోగములగూర్చియు చికిత్సావిధానముల గూర్చియు నిట్లు వాక్కాణించియున్నాడు. "ఏషఆగమ సిద్ధత్వాత్ ప్రత్యక్షఫలదర్శనాచ్చ మంత్రవత్ సంప్రయోక్తవ్యో మీమాంస్యః కథంచన॥ స్వబుద్ధ్యాచాపి విశదేత్ కషాయాదిషు సప్తసు। శేషజాని యథాయోగం యాన్యుక్తాని పురామయా॥"

పై యభిప్రాయమును బట్టి పరిశోధన మనవసరమని చెప్పవచ్చును. ఇది కేవల పిష్టపేషణమగును. కాని పర్యాలోచించిన పైవాక్యముయొక్క నిర్దేశమరి కాదు. ఆయుర్వేద మహౌషధముల యొక్కయు, విధానములయొక్కయు ప్రాశస్త్యమును ఫలకారిత్వమును శంకింపవలదు అని ధన్వంతరియొక్క ఆదేశము. అవి యాగమ సంప్రాప్తమగుటచేతను ప్రత్యక్ష ఫలముల నిచ్చియుండుటచేతను, నిస్సందేహముగ, యథోక్తవర్తనిని వైద్యుడు ప్రయోగించవలెను. కాని స్వబుద్ధిని కట్టిపెట్టుమని యాదేశము కాదు. ఇదే రీతిగ చరకమున నాత్రేయుడుగూడ నిర్దేశించియున్నాడు. "మందబుద్ధీనాంతు యథోక్తాను గమనమేవ శ్రేయః ఉదాహరణస్యాస్య అనతి హ్రస్వత్వాత్, అనతి దీర్ఘత్వాచ్చ, బుద్ధిమతాంతు ఏ వో వో వో విత్ర్యాత్మః" ఉపదేశము అనతిహ్రస్వము, అనతిదీర్ఘమగుటంచేసి, మధ్యమబుద్ధుల నిద్దేశించి చెప్పబడినది. దానిచే వారు ప్రమాదము చేయక చికిత్స చేయగల్గుదురు. కాని ఉత్తమ బుద్ధులకు తర్కబలముచే నూతన పరిశోధనల చేసి, నూతనద్రవ్య యోగములను, అపూర్వ విధానములను కనిపెట్టి యుక్తియుక్తముగ ప్రయోగ కౌశలమును ప్రదర్శించు అధికారము కలదు అని నిస్సంశయముగ తెలుచున్నది. నూతనద్రవ్య పరిశోధన. నూతన యోగములరచన, అపూర్వవిధానముల ఆవిష్కారము, ఇత్యాదులు చేయుకొరకు పరిశోధన అనివార్యము. అదేరీతిని గ్రంథముల పరిశోధన, ఎన్ని యో తప్పుపాఠములు కాల ప్రవాహమున అర్థ గ్రంథములో దొరలబడినవి. వానిని గుర్తించి, సవరించుట యవసరము.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును మధ్యలోనే ఆపుతారా?

ఇది ఆంధ్రజాతికి ద్రోహంకాగలదనీ, కేంద్రం ఇందుకు పూనుకోరాదనీ శ్రీ యల్లమందారెడ్డి

నెల్లూరు, మే 28

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం ఏలాంటి రాజకీయ భేదాలతో నిమిత్తం లేకుండా ఆందోళనసాగించి సంపూర్ణమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టును పూర్తిచాలని విజ్ఞప్తిచేస్తూ శ్రీ కె. యల్లమందారెడ్డి (ఎం-ఎల్-ఏ-) నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి పథకాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే ఆమోదించాలనీ, ప్రాజెక్టును సకాలంలోపూర్తి చేయుటకు కావలసినధనాన్ని కేంద్రం వెంటనే మంజూరుచేయాలనీ ఒకప్రకటన చేశారు.

నాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు సమావేశము తర్వాత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టు కొలతల పథకమే మొత్తంప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వము భావిస్తున్నదనీ, గొలి దశలో కూడా అనుకొన్న విధంగా 1961-62 లో పూర్తిఅయ్యేది కూడా సందేహాస్పదమనీ, ఇంతవరకూ ప్రాజెక్టులో ఒక ముఖ్యభాగమయిన హైడ్రో ఎలక్ట్రిక్ విభాగాన్నికూడాఇంకాప్రాజెక్టు భాగంలో చేర్చ లేదనీ తెలియజేసి మూడుఅంశాలూ ఆంధ్రజాతికిసంబంధించినవనీ, పరుస్తున్నాయనీ శ్రీ యల్లమందారెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొత్తం ఒకే దశలో తీసుకోవాలనీ ఎంతో ఆందోళన జరిగింది. మొదటి దశలోనే ప్రాజెక్టువని ఆపివేయడము అంటే నెల్లూరుజిల్లాకుపూర్తిగాప్రాజెక్టు వల్ల ప్రయోజనము లేదన్నమాట నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల మనము ఒకజిల్లాలో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. అందువలన ఆంధ్రప్రదేశ్ వ్యాపకాయకంగా, పారిశ్రామికంగా ఎంతో ముందుకు పోతుందని ఆశించబడింది. తుదకు దీనిని కూడా ప్రాజెక్టులో భాగంగా చేర్చక పోవడం మరీ విడ్డూరముగా యున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతపద్ధతిలో కేంద్రప్రభుత్వము ధనసహాయము చేస్తుంటే మొదటిదశ అనుకున్న కాలంలో పూర్తి అయ్యేటట్లు లేదని ఆయనఅన్నారు.

కృష్ణా-పెన్నారుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌కు నాగార్జునసాగర్ కావాలని ముక్కోటి ఆంధ్రులు ఎలుగెత్తి చాటారు. ఆ ఆందోళన ఫలితంగా కేంద్రప్రభుత్వంఅంగీకరించితుదకు ఆంధ్రప్రజలకు ఈప్రాజెక్టువలన పూర్తి ప్రయోజనము కలుగకుండా ఈవైఖరిని తీసుకోవటం ఘోరమయిన అపచారము చేయటమే కాగలదనీ శ్రీ యల్లమందారెడ్డి ఆందోళన వ్యక్తపరిచారు.

.....

నాల్గవతరగతి ఉద్యోగుల డిమాండ్లు

ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలనిశ్రీకొండాలక్ష్మణ్

హైద్రాబాద్, మే 28

నిన్న సాయంత్రం ప్రకాశంక్లబ్బులో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ రెండవవార్షిక సమావేశములో ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ డిప్యూటీస్పీకర్ కొండాలక్ష్మణ్ ప్రభుత్వం వీరి వేతనపు పెంచుటకుమాండ్ల సానుభూతి పూర్వకంగా పరిశీలించాలని అన్నారు.

తెలంగాణా ఆంధ్ర ప్రాంత ఉద్యోగుల వేతనాలు సెంట్రల్ పే స్కేల్ స్థాయికి తీసుకొని రావడం ఇంకా మంచిదని ఉద్యోగులు తమ వర్గాలలో ఐక్యతను పెంపొందించుకోవాలని తగు యోగ్యతలున్న నాల్గవ తరగతి ఉద్యోగులను పైతరగతులకుప్రమోట్ చేయాలని కొందరు అధికారులు తమ ఇంటి పనులకు చప్రాసీల ఉపయోగించుకొనడాన్ని విమర్శించారు వీరు.

వీరి తర్వాత కె. ఎల్. మహేంద్ర తదితరులు ప్రసంగించారు. మహేంద్ర మూర్తిగా అధ్యక్షత వహించారు.

చైనా కమ్యూనిస్టు పార్టీలో శుద్ధి ఉద్యమం

పలువురు ముఖ్యుల తొలగింపుకు నిర్ణయం

పెకింగ్, మే 23

చైనా కమ్యూనిస్టుపార్టీ ఎనిమిదవ మహాసభ పార్టీ కేంద్రకమిటీసభ్యులు, పెక్కు రాష్ట్రాల గవర్నర్లు వైస్ గవర్నర్లు ప్రాంతీయ కమ్యూనిస్టు పార్టీల కార్యదర్శులు కొందరిని పార్టీ నుండి తొలగించిన విషయం విదితమే. [illegible] చైనా వార్తాసంస్థ తెలుపుచున్నది.

పార్టీనుండితొలగింపు ఉద్దేశింపబడిన గవర్నర్‌లలో కాన్సూ రాష్ట్ర గవర్నర్ చెన్ తెంగ్‌యూ కెషియాంగ్ గవర్నర్ లెహాన్ ఉన్నారు.

కార్బికాపై ఫ్రెంచి దిగ్బంధం

అమలుజరుపబడిన నిరోధానికి ఏర్పాటు

అల్జీర్స్, మే 28

కార్బికాదీవిని ఫ్రెంచి ప్రభుత్వము దిగ్బంధనం చేయదలచినట్లే విమానాలద్వారా అవసరమైనవారిని చేయుటకు అల్జీర్స్ ప్రజారక్షణ కమిటీ ఉద్దేశిస్తున్నట్లు దీని ప్రతినిధి ఒకరు తెలిపారు.

అల్జీరియా కార్బికాలమధ్య విమాన సంబంధాలు ఏర్పరచడానికి ప్రయత్నంజరుగుచున్నది. కార్బికాలంతటా ప్రదర్శనలు కర్ఫ్యూలు ఏర్పరచబడినవి.

ఇట్టి పరిశోధనలకుముందు గ్రంథోక్తములగు ఔషధాలను గుర్తించి ఒక పేరున ప్రతి ద్రవ్యమును, యావద్భారతమున వాడబడునట్లు చేయుట ప్రథమకర్తవ్యము.

ప్రాచీన కాలమునగూడ పరిశోధన జరుపబడి మనపూర్వులనే "కూపీ కట్లు మాత్రే" యనియు, "గంధౌషధే" మనియు ఇత్యాది సర్వరోగ హర యోగములు కల్పింపబడినవి. పాశ్చాత్యులెట్లు పెన్సిలిన్, అరియో మైసిన్ వగైరా సర్వరోగ హరములలో లేక బహురోగహరములలో యైతద్రవ్యముల ఆవిష్కారము చేసినో, అట్లే మనప్రాచీనులు కూడ పూర్ణచంద్రోదయము యోగరాజగుగులు, చంద్రప్రభావటి, సుదర్శన చూర్ణము, నవరత్న చింతామణి ఇత్యాది బహురోగహరములగు యోగములకల్పించిరి. వారియోగసులమగు మనం వారియడుగుజాడలనడచి పరిశోధనపల్కి నూతన కల్పములను, యోగములను, విధానములను ఆవిష్కరింప యత్నించవలెను. ప్రస్తుతం సంశయమును నిర్వేకమును మానవలెను.

"నాయం లోకోస్తి పరో నసంశయాత్మనః" "సంశయాత్మా వినశ్యతి" అను గీతావాక్యముల స్మరించి, ఆయుర్వేదద్రవ్యచికిత్సాసాహిత్యాది సంపత్తిని వృద్ధిపరచి ఆయుర్వేదము అభివృద్ధియమును, సర్వాంగ సంపూర్ణమును, ప్రమును, శాశ్వతము నగు సిద్ధిని సమకూర్చునట్టి శాస్త్రమగునట్లు చేయవలయును. అట్టి పరమావధిని సమకూర్చుటలో నీపరిషత్తు కారకమై కృతకృత్యతను గడించుగాక.

కార్మికాలకు ఇళ్లస్థలాలు

[illegible] కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు శ్రీ మర్రి మల్లయ్య పెట్టుబడి. సభకువచ్చిన లక్షలకు, ప్రజలకు శ్రీ [illegible] వి. రామచంద్రయ్య [illegible] కల్పించిరి.

[illegible] శ్రీ [illegible] మునిమడుగు, [illegible] ప్రజలు యిచ్చిన [illegible] పరిశీలించి పట్టులుస్థ ప్రాంతములను పరిశీలించిన మెమొరాండములు అత్యవసరమైన వారి యిబ్బందులను తీసుకొనివచ్చి ప్రజలకు కలుగజేయుటకు అధికారులకు యేకగ్రీవముగా ఆదేశించిరి.

మత్స్య పారిశ్రామిక వృద్ధి కృషి

ప్రభుత్వంచే కేంద్ర సమన్వయ సంఘం నియామకం

న్యూఢిల్లీ, మే 28

దేశంలో మత్స్య పారిశ్రామిక వృద్ధి కృషిని, పరిశీలన సమన్వయ పరిచేందుకు గాను భారత ప్రభుత్వం 29 గురు సభ్యులతో ఒక కేంద్ర సంఘాన్ని నియమించింది. ఆ సంఘానికి కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ అతుల్ ఘోష్ అధ్యక్షులు.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, బొంబాయి, జమ్మూ కాశ్మీరు, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, పంజాబు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాలు రాష్ట్రాల మత్స్యపారిశ్రామిక సంఘాలలో సభ్యులుగా ఉన్నారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ [illegible] ఈ సంఘానికి కార్యదర్శి. ఈ సంఘం కూడా నియమించబడింది.

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన మత్స్యపారిశ్రామిక అభివృద్ధిశాఖ ఉప సలహాదారు యీ రెండు సంఘాలకు కార్యదర్శి.

బ్రాంచీలు:-

[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర.
[3] డబీర్‌పుర. [4] వరంగల్.
[5] విజయవాడ.

ఋతువు మరియు అన్ని వేళలయందు
మీ ఇష్టము వచ్చినవి ఎన్నుకొనండి.

సైజువారీ కట్ పీసులు

ఉలెన్ - నూలు - రయన్ నుండి
కోట్లు- ప్యాంట్లు- షేర్‌వాణి- బుష్‌షర్టుల కొరకు
ధరలు చాల సరసమైనవి.

ఆర్. పి. వర్మ

(A. A.) పత్తర్‌గట్టి, హైదరాబాద్.

ASPIRIN-29 TEL

జీవిత బీమా అభివృద్ధి

అనారోగ్యములో లేక ఆరోగ్యములో

ఇదివరకు చాల ఎక్కువమందికి ఆరోగ్యము బాగులేని కారణముగా బీమా చేయుటకు వీలుండేదికాదు. వారిని బాగా ఆరోగ్యవంతులు కారు అనేవారు.

ముఖ్యముగా, బాగా ఆరోగ్యవంతులు కాని వారికే జీవిత బీమా రక్షణ అవసరము ఎక్కువని తెలుస్తోంది. లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ అధికారములోనికి వచ్చిన ముఖ్యమైన పనులలో మొదటిది బాగా ఆరోగ్యవంతులు కాని వారి విషయమై బీమా నియమములను సడలించడమే.

బాగా ఆరోగ్యవంతులు కాని వారికి ఏ సందర్భములలో బీమా యివ్వవచ్చును అన్న విషయముపై శాస్త్రోక్తమైన పద్ధతి త్వరలోనే అభివృద్ధి చేయబడినది. లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ నేడు, అతి మూత్ర వ్యాధి ఉన్నవారు, క్షయరోగమునుండి కోలుకొన్నవారు, మూత్ర పిండములలో ప్రమాదమైన రోగములలో కొన్ని రకములలో బాధపడుచున్నవారు, కొన్ని విధములైన హృదయ రోగములు కలవారు మొదలగు వారికి జీవిత బీమా చేయుటకు అవకాశము యిచ్చేరు. వారు ప్రీమియములలో కొంచెము ఎక్కువ డబ్బు కట్టారి. కాని వారికి బీమా చేసే అవకాశము లేకుండా పోలేదు.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ జీవిత బీమా విషయములలో విశాల దృక్పథము చూపుచున్నారని పై విషయములు తెలుపుతున్నాయి.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రేడియో

హైద్రాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

బుధవారం, మే 28

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 శ్రీ రంగం గోపాలరత్నం, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30కర్ణాటక సంగీత పాఠము, 8-45 షేక్ దావూద్:తబ్లా 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఘజల్ (భ), 12-50 మ-వా, 1-00 కన్నడమున కార్యక్రమము, 1-30 లయవిన్యాసం: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 వాద్యసంగీత్(భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 నేతాజీ స్వప్నము స్వీయకవిత (మద్రాసు నుండి రిలే), 7-40 వి రామ సంగీతము (భ), 7-45 గీతావళి (భ), 8-00 నీతపద్యాలు తెలుగునకో నాటిక (విజయవాడ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-50 సుగమ్‌సంగీత్ (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కర్ణాటక సంగీత పాఠము, 10-00 బొంబాయినుండి రిలే, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: (ఎ.భ), 7-00 తె-వా, 7-15 శ్రీరంగం గోపాలరత్నం, 7-45 సంగీత శిక్షణ. 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయ వాద్యసంగీతము (భ), 1-30 ఆకాశవాణి ప్రసార గీతాలు (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు,6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 నేతాజీ స్వప్నము స్వీయకవిత (మద్రాసునుండి రిలే), 7-40 ఫిల్ము గీతాలు (భ), 8-00 నీతపద్యాలు తెలుగునాటికోద్ధరణ. కవి వాసుదేవరావు, 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-50 శాస్త్రీయ వాద్య సంగీతము (భ) 9-00 అం-వా, 9-15 మంగళంపల్లి బాలమురళీకృష్ణ (ఎ.భ.) 10-00 డి. సూర్యప్రభ: వయొలిన్, 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

ప్రభుత్వం ఉద్దేశిస్తున్న భూసంస్కరణలు

వ్యవసాయ కూలీలకు కౌలుదార్లకు నష్టకరమైనవని కిసాన్ సభ

హైద్రాబాద్, మే 26

ప్రభుత్వం ఇప్పుడు ఉద్దేశిస్తున్న భూసంస్కరణల అమలు జరవదలచిన ప్రజలనుండి ఎక్కువ వ్యతిరేకతను ఎదుర్కొనవలసి రాగలదని ఆంధ్రప్రదేశ్ కిసాన్‌సభ హెచ్చరించినది.

ఇక్కడి కిసాన్‌సభ వార్షిక సమావేశాలు మూడు రోజులపాటు జరిగినవి. కమ్యూనిస్టుల ప్రాబల్యంగల ఈ సభ ప్రభుత్వం ఉద్దేశిస్తున్న భూసంస్కరణలు వ్యవసాయ కూలీలకు కౌలుదార్లకు నష్టదాయకంగాను భూస్వాములకు లాభకరంగాను ఉన్నవని భావిస్తున్నది. భూసంస్కరణల విషయమై ప్రభుత్వం అభివృద్ధికర విధానాన్ని అనుసరించని పక్షంలో ప్రజలను ప్రత్యక్ష చర్యకు ఆందోళన జరుపుటకు సిద్ధం చేయాలని కిసాన్‌సభ సర్వసభ్య సమావేశం నిర్ణయించినది.

కిసాన్ సభ అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మీ నరసింహారెడ్డి తమ ప్రసంగంలో పూర్వహైద్రాబాదు ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో పరిమితంగా అమలు జరిపిన భూసంస్కరణలగూడా తిరుగదోడి ఎక్కువ నష్టాన్ని వ్యవసాయ కూలీలకు కౌలుదార్లకు కలిగించ దలుస్తున్నదని విమర్శించారు. పూర్వహైద్రాబాదు ప్రభుత్వం రు. 86 వందల సాలీనా ఆదాయాన్ని చేదిగరిష్ఠ భూవసతిగా నిర్ణయించినా ఇప్పటి ప్రభుత్వం దానిని రు. 54 వందలకు పెంచినదని తెలంగాణా రైతులు పరిస్థితుల గ్రహించి తమ ప్రయోజనాల పరిరక్షణకు సభను బలపరచాలని కోరారు.

ఇంకా ఈసభ రైతులకు సకాలంలో ఋణాలను ఎరువులను సరఫరాచేయాలని నిరుద్యోగాన్ని తగ్గించుటకు రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమల నెలకొల్పాలని ఇంకా నిర్బంధంలో ఉంచబడిన రాజకీయ ఖైదీలు 12 మందిని వదలివేయాలని తీర్మానం చేసినది. మౌలానాఆజాద్ మృతికి సంతాపాన్ని ప్రకటించినది.

అతావుర్రహమాన్

హైద్రాబాద్, మే 26

ఉర్దూమజ్లిస్ అధ్యక్షులు జానకి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడుతున్న బారిస్టర్ అతావుర్రహమాన్‌కు అంశా తమ తొలి ప్రిఫరెన్స్ ఓటును వేయాలని అభ్యర్థించారు.

అతావుర్రహమాన్ ఉర్దూమజ్లిసు స్థాపకులు. తెలంగాణా పట్టభద్రుల నియోజక వర్గంనుండి నిలబడుచున్నారు.

నాదేశభక్తులు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశంకమిషా ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైద్రాబాదు, మే 26

120-శేర్లు. పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	48-8-0	51-0-0
నెంబర్లు కొ॥	51-0-0	53-0-0
సాంబర్లు కొ॥	60-0-0	62-0-0
సాంబర్లు పా॥	62-0-0	64-0-0
శూకలు	25-0-0	30-0-0
వరంగల్ సాం॥కొ॥	62-0-0	66-0-0
కందులు పెద్దవి	43-0-0	49-4-0
కందులు చిన్నవి	43-0-0	44-11-0
మినుములు	53-12-0	54-0-0
పెసగలు	40-8-0	41-0-0
నెల్లం	35-0-0	40-0-0
పెసర్లు కొత్తవి	58-0-0	60-4-0
నెల్లకొన్నలు	83-0-0	88-0-0
పచ్చ కొన్నలు	80-0-0	81-0-0
సిరపశాయలు	150-0-0	175-0-0
పసుపు	49-0-0	50-0-0
పుల్లిగడ్డ కొ॥	8-0-0	11-8-0
చింతపండుకొ॥	35-0-0	44-4-0
చింతపండు పా॥	20-0-0	25-0-0
వల్లవలువులు	86-8-0	87-11-0
నెల్లనువ్వులు	100-0-0	115-0-0
బోధన్ శక్కర	(సం॥18)	107-8-0
పెద్దకందిపప్పు	60-0-0	65-0-0
చిన్నకందిపప్పు	45-0-0	58-0-0
పెసరపప్పు	46-0-0	47-0-0
పెసరపప్పు	75-0-0	83-0-0
మినుపపప్పు	73-0-0	75-0-0
బంకపిండి	49-0-0	50-0-0
అముదాలు	53-0-0	58-8-0

12 శేర్ల మణుగు

అల్లం	8-8-0	8-12-0
తెల్లిగడ్డ	5-8-0	8-0-0
పల్కు సూనె		15-7-0
ఆలుగడ్డలు	5-4-0	5-8-0

కూచిపూడి నృత్యం శాస్త్రీయము కాదా?

రాష్ట్ర సంగీతనాటక అకాడమీ తేల్చవలసిన అంశం

ఇటీవలనే కొందరు కూచిపూడి నృత్యమును గురించి ప్రచారముచేయుచున్నారు. ఏకారణము చేతనైననేమి యిప్పటికయినను మనవారు మేల్కొనుట సంతసింపదగినదే కూచిపూడి నృత్యసంప్రదాయము శాస్త్రీయమైనదనిన తమప్రతిష్ఠకు ఎచ్చట భంగము కలుగునోయని భయపడువారు కొందరులేకపోలేదు. అట్టివారికేకూచిపూడి సంప్రదాయము సశాస్త్రీయమయినది కాకపోవుట.

కూచిపూడినారు తరతరములనుండి నృత్యవిద్యను యింటివిద్యగా అనుష్ఠించుచున్నారు అందువలన వారికదిపుట్టుకతో సహజముగా లభించు నట్టి విద్యయైనది. రాబోవుతరమున గూడ యీ విద్యకు కూచిపూడి యందు లోటుకలుగదని యిటీవల ఆ గ్రామమునకు వెళ్ళినపుడు తెలియగలిగితిమి.

కేవలము నృత్యవిద్యయందే గాక కూచిపూడివారు వివిధశాస్త్ర పండితులుగూడ నగుటచేత భరత, నందికేశ్వరయాజ్ఞవల్క్యాదులచే శెప్పబడిన నృత్యసంప్రదాయములను విద్వత్పద్ధతియందు ఉన్నతస్థాయిలో నమస్థించుచు కాపాడుచుండుటకు కారణమైనది. సాహిత్యమున శతావధానము, సహస్రావధానములకువలె నీ విద్యయందు కూచిపూడివారు పరమాకువంటి కల్పనాశక్తితో సహజపాండిత్యముగలవారైరి.

అనేక తరములు గడచిన తరువాత యీనాడు పూర్వులకువలె అంతటి పాండిత్యము గలవారు లేరనిన అది వేరుమాటకాని అసలుకూచిపూడి నృత్యసంప్రదాయమే శాస్త్రీయమైనది కాదనిన అట్టివారిని గట్టిగా మందలించవలసి వచ్చును.

నేతిబీరకాయ సామెతను బోలు నేటి భరతనాట్యము శాస్త్రీయమైనదని యనుకొనువారెందరులేదు. అట్టివారికి కూచిపూడినృత్యము శాస్త్రీయమైనది కాకపోవుటలో ఆశ్చర్యమేమి ఉన్నది.

కేవలము తాళమునకేనాట్యమును నేర్పుట,జతిస్వరమునకే అభినయమును నేర్పుట, లజ్జార్థమును వదలి శబ్దార్థమును అనుసరించుట, అంగములను చూచుకొనుట మొదలయిన మహాదోషములుగల నేటి భరతనాట్యము శాస్త్రీయమైనదనుచు కూచిపూడి నృత్యము అశాస్త్రీయమైనదని తీర్మానించిన, నేటి పాండిత్య ధర్మ మీ విధముగ నున్నదనీ, యిట్టి నిర్ణయములను చేయువారే మహాపండితులనీ, అందువలనే యిట్టివారికి స్థానములు లభించినవనీ, అనుకొనవలసినదేగానిమనము కూడ వారిననుసరించి తీరవలయునను శాసనమేమున్నది. పంచాంగములు పోయిన నక్షత్రములు పోవునా?నాట్యశాస్త్రాది గ్రంథములనుచదివినదెవరు? అవిఎందరికి అర్థమయినవి? వానిప్రకారము కూచిపూడి నృత్యము సరిలేక పోవుట ఎట్లు? ఇత్యాదులన్నియు ముందుతేలవలసినవి. తేల్చవలసినవి కూడనైయున్నవి.

ఈబాధ ఆంధ్రదేశమున ఎందరికో ఉన్నట్లు తోచదు. అయిననుయిప్పుడు ఆంధ్రప్రదేశ సంగీత నాటక ఎకాడమీ వారున్నారు. వారు యీ విషయమై ఏమి నిర్ణయించెదరో చూడవలసియున్నది.

మనదేశమున పైవిమర్శకులకు తీసిపోని విద్వాంసులు కొందరు లేకపోలేదు. లక్షణమే పనికిరాదనువారు, లక్షణం అంతముఖ్యము కాదనువారు, అర్థం ప్రధానంకాదనువారు, నాదమే ప్రధానమనువారు, ఈ మొదలైన మహాపండితు లెందరో మనదేశమున గలరు. అట్టివారి మూలముననే మన పేరు ప్రతిష్ఠ లీవిధముగా రాణించుట

కూచిపూడి సంప్రదాయమును యింతటి లోకువ తేయుటకు కారకులు కూచిపూడివారే ననక తప్పదు. అందులోను ఆ గ్రామమును వదలిన వారే ముఖ్యబాధ్యులు. వీరిలో సంఘీభావము తక్కువ. సంప్రదాయమును నిలబెట్టుకొనవలయునను ఆసక్తి తక్కువ. ఇతర సంప్రదాయములతో సంకరముచేసి అదే కూచిపూడి సంప్రదాయమనువారును గలరు. అంతేగాని అసలు సంప్రదాయమును మాత్రమువంకబెట్టుటకు ఎవరిచేతనూ కాదు. ఎవరైనను తొందరపడియాడేపించిన అది తెలియనితనము కాగలదు.

భారతవర్షమున కూచిపూడి సంప్రదాయము శాస్త్రీయమైనదో లేక యితర సంప్రదాయములు శాస్త్రీయములైనవో తేల్చుకొనదలచినవారున్నారో కూచిపూడివారిని, ఇతర సంప్రదాయములవారిని ఆంధ్రప్రదేశమునకు ముఖ్యపట్టణమైన హైదరాబాదునందుసమావేశపరచి అట్టివారిని ముందు లక్షణమున సభాముఖమున జరిపింపజేసి, పిమ్మట ఒక్కొక్కరిచేత ప్రదర్శనము చేయించి లక్ష్యమందలి గుణదోషములను సభాముఖముననే సభవారికి గుర్తింప చేసినవాడు కూచిపూడివారి సంప్రదాయ మెట్టిదో విశదముకాగలదు. అంతవరకును పొడి విమర్శనలకు విలువయే యుండజాలదు. ఆసందర్భములో ప్రతి విషయమును సప్రమాణముగను, సహేతుకముగను, సోదాహరణముగను అనుకొనవలసియుండును.

నేటికిని శాస్త్రము కలదు. శాస్త్రజ్ఞులుకలరు. కూచిపూడివారిదే ఆంధ్రసంప్రదాయము. ఆంధ్రులకు ఒక సంప్రదాయమంటూ కలదని కొందరికి తెలియకపోవచ్చును. అవిద్వాంసులు విద్వాంసులుగా చలామణియగుచో ననేక వికల్పములు, అనర్థకములు సంభవించక తప్పదు ప్రామాణికులు కానివారు ప్రమాణమును నిలువజెట్టజాలరు ఇట్టివారిని గుర్తించుచు దేశమునకు మేలు చేయవలసిన బాధ్యత రాష్ట్రపతిది. ఈసందర్భములో ఆంధ్రదేశమున ఆంధ్ర సంప్రదాయమునకు మాత్రమే స్థానము నొసంగవలసినదిగ ఆంధ్రప్రదేశ ప్రభుత్వమువారిని అర్థించుచున్నాను. ఈనాటికిని ఆంధ్రప్రదేశప్రభుత్వమునఆంధ్రదేశ నృత్య సంప్రదాయమునకు స్థానం లేకపోవుటచేత నావలె బాధపడువారు యింకెందరో గలరని యనుకొనుచున్నాను. అట్టివారందరును మన ప్రభుత్వమువారిని కోరగలరని విశ్వసించుచున్నాను.

శ్రీ పుచ్చా సుబ్రహ్మణ్య శాస్త్రి

నందమూరు 'వొయిర్లు' వెడల్పు కావాలి

రవాణాలకు చాల యిబ్బంది కలుగుతున్న స్థితి

తాడేపల్లిగూడెం, మే 26

నందమూరు, కెట్టిపేటల మధ్య "వొయిర్లు" వంతెనను వెడల్పు చేయడం అత్యవసరం. ఈ విషయమై గ్రామస్థులు మంత్రులు, అధికారులకు విన్నవించుకొన్నారు. రెవిన్యూ అధికారులు ఈ ప్రతిపాదనకు సుముఖులుగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈప్రాంతాలలోఅగ్నినిర్వాపకదళపు స్టేషన్ లేకపోవడంవలన నిడదవోలు నుండి ఆ సహాయం చేరడానికి ప్రస్తుతం చాల జాప్యం అవుతున్నది. కెట్టిపేటద్వారా రావడానికి వీలులేనందువలన తణుకుమీదుగా తాడేపల్లిగూడెం రావడానికి అగ్నినిర్వాపకదళ వాహనాలు 30 మైళ్ళు అధిగమించవలసి ఉంది. ఈ కాలువ గట్టురోడ్డుద్వారా అయితే తాడేపల్లిగూడెం, నిడదవోలు మధ్య దూరం 12 మైళ్లే

కొత్తూరులో అగ్నిప్రమాదం

కొత్తూరులో అగ్నిప్రమాదం సంభవించి 100 యిండ్లు కాలిపోయినవని స్థానిక పోలీసులు పేర్కొన్నారు. పశువులు, తిండిగింజల నష్టం జరిగింది. నిడదవోలునుండి అగ్నినిర్వాపకదళ సహాయం అంతకంటె ముందుగావస్తే అంత అస్తినష్టం జరిగేదికాదు.

తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరములద్వారా కాలువగట్టు రోడ్లద్వారా తూర్పుగోదావరి, కృష్ణాజిల్లాల్ని కలిపే ప్రయత్నాలు జరుగుతుండగా నిడదవోలు, తాడేపల్లిగూడెంలమధ్య 2 మైళ్ళరోడ్డుఎందుకు మూసి వేయబడిందో శోచనీయంగా ఉంది.

ఆరుగొలనులో మరణాలు

ఆరుగొలను గ్రామంలో గతవారంలో ఆరుగురు మరణానికి కారణం ఒండ్రు, నాచుతో కూడిన చెరువు నీరు త్రాగడమేనని తెలుస్తున్నది.

తాడేపల్లిగూడెం, అత్తిలి మున్నగు అనేక ప్రదేశాలలో త్రాగే నీటికి చాల యిబ్బంది కలుగుతున్నది. రైల్వే టాంకు నీరుకూడ వానవస్తున్నది.

భారత భూగర్భ పరిశోధక బృందం వారు ఈ తాలూకాలో అనేకచోట్ల పర్యటించి కప్పలగుంట, వెంకటరామన్నగూడెం, నల్లజర్లలలో గొట్టాల బావుల్ని ఏర్పాటు చేయగలిగారు.

ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ సంఘం

ఎగువసభకు అభ్యర్థులు

హైద్రాబాదు, మే 26

ఆంధ్రప్రదేశ్ ఎగువసభకు తెలంగాణా పట్టభద్రుల నియోజక వర్గం నుండి తమ అధికార అభ్యర్థులుగా ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అబుల్ ఖైర్ సిద్ధిఖి సికింద్రాబాదు చార్టెడ్ అకౌంటెంట్ ఎమ్. ఆనందమ్‌ల నిలబెట్టుచున్నది. వీరికే అంశా ఓటు వేయాలని ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ సంఘం అప్పీల్ చేసినది.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్ధంబర్ బజారు, ఫోన్: 4890.

హైద్రాబాద్, మే 26

బంగారం	109-0-0
ఆభరణపు	109-8-0
వడరను	71-0-0
వెండి. 100 శే.	184-0-0
వెండి తు॥ 1శే.	1-15-0

నేటిరాత్రి నేటిరాత్రి

కాశీనాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం

తెలుగు

తా॥ శ్రీరంజని- సంధ్య- హేమలత- అమర్‌నాథ్- రాజనాల- ముక్కామల- రఘురామయ్య- సూరిబాబు- మిక్కిలినేని- కాంతారావు- బేబి చంద్రకళ.

సాగర్ & అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

తదుపరి మార్పు: లక్ష్మి- వరంగల్.

Trupix వసంత్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

4వ సంయుక్తవారం

ఫిలిమ్ ఇండియా కార్పొరేషన్ వారి

సోనె - కి - చిడియా

తారాగణం: నూతన్, బాలరాజ్ సహాని, ప్రతిమాదేవి, కుంకుం, చలన్.

అశోక్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-30; 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్

4వ విజయవంతమైన చిత్రము

నేషనల్ లాకీ డిస్ట్రిబ్యూటర్స్ సమర్పించు

శివరామిని వారి

వీరఖడ్గం

(తెలుగు)

తా॥ ఎమ్. జి. రామచంద్రన్, టి. ఆర్. రాజకుమారి మొ॥

కమల్ & అజంతా

హైదరాబాదు. సికింద్రాబాదు.

(Trupix) ఫ్రమియా రిలీజ్.

29-5-58 తేదీన సంయుక్త శతదినోత్సవము

బి. ఏ. యస్. ప్రొడక్షన్స్

పెంపుడుతల్లి

దీపక్ మహల్ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

[Cima] నవయుగ రిలీజ్.

రీజినల్ రీసర్చి లేబొరేటరి, హైదరాబాద్-(ద)9

(కౌన్సిల్ ఆఫ్ సైన్టిఫిక్ అండ్ ఇన్‌డస్ట్రియల్ రీసర్చి)

ప్రకటన నె. 4/58.

కావలెను

లేబొరేటరి ప్లాంట్ ప్రాజెక్టుల పైలెట్లకొరకు

1. మెషిన్ ఆపరేటర్లు ... ... 4 పదవులు

స్కేలు రు. 60-3-81- EB- 4-125-5-130.

యోగ్యతలు:- మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణులైన తరువాత గవర్నమెంటుచే గుర్తింపబడినటువంటి సంస్థచే సర్టిఫై చేయబడిన మెకానిక్, మరియు పారిశ్రామికములోను పైలెట్ ప్లాంటులను స్థాపించుటలోను పోషణలోను మరియు పనిచేయుటలోను రెండు సంవత్సరముల అనుభవముకలిగి యుండవలెను.

లేదా

పైలెట్ ప్లాంటులను స్థాపించుటలోను, పోషణలోను, మరియు పనిచేయుటలో కనీసము 4 సంవత్సరముల అనుభవము కలిగిన మెకానిక్.

2. మెకానిక్ గ్రేడ్ II: ... ... 8 పదవులు

స్కేలు- రు. 60-5/2-75-3-105.

యోగ్యతలు:- పైలెట్ ప్లాంటులను నిర్మించుటలోను సంరక్షించుటలోను అనుభవము కలిగి గవర్నమెంటుచే గుర్తింపబడిన సంస్థనుండి సర్టిఫికెట్టు లేదా పైలెట్ ప్లాంటులను నిర్మించుటలోను, పనిచేయుటలోను కనీసము 8 సంవత్సరముల అనుభవము.

3. లేబొరేటరి ఆపరేటరు: ... ... 1 పదవి

స్కేలు రు. 35-1-40-2-60.

యోగ్యత్యలు:- మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్యాసై లేబొరేటరి ఉపకరణములు మరియు పైలెట్ ప్లాంటులను పనిచేయుటలో కనీసము 3 సంవత్సరముల అనుభవముకలిగి యుండవలెను. లేదా: లేబొరేటరి ఉపకరణములు మరియు పైలెట్ ప్లాంటులను పనిచేయుటలో 5 సంవత్సరముల అనుభవము.

4. ట్రాక్టర్ డ్రైవర్. ... ... 1 పదవి

స్కేలు: రోజుకు రు. 3/- చొ॥ రోజు కూలిప్రకారము.

యోగ్యతలు:- డ్రైవింగ్ లైసెన్స్‌పొంది; ట్రాక్టర్ డ్రైవింగ్‌లో 3 సంవత్సరము అనుభవము పొందియున్న సర్టిఫైడ్ డ్రైవరుగాని లేక సాంకేతికముగా శిక్షణపొందిన డ్రైవరు.

ట్రాక్టర్ డ్రైవరుపదవితప్ప మిగతా పదవులన్నిటికి భారతప్రభుత్వపు సి యస్. ఐ. ఆర్. నియమముల ప్రకారము రెండు అన్నిమామూలు అలవెన్సులు దొరుకును. అసాధారణమైన యోగ్యతలుగల అభ్యర్థులకు ప్రథమములో ఎక్కువవేతనము ఇవ్వవచ్చును. పదవులు ప్రథమములో 1959 సం॥ ఫిబ్రవరి 28 తేదివరకు తాత్కాలికము.

పైన చెప్పబడిన 1, 2, 3 వర్గములలో 3 పదవులనుండి నిమ్నజాతులకు కొండతరగతులకు ఒక్కొక్కజాతికి రెండు పదవుల చొప్పున కేటాయించబడినవి. ఈ తరగతులనుండి తగిన అభ్యర్థులు దొరకనిపక్షమున, ఈ పదవులు కూడ యుక్తమైన ఇతర అభ్యర్థులకు ఇవ్వబడును

యోగ్యతలు, అనుభవము, వయస్సు మొదలగు పూర్తివివరములుగల దరఖాస్తులు ఒక ప్రతిఅభ్యర్థి స్వదస్తూరిలోను మరియొక ప్రతిపైపు చేయించి డైరెక్టర్ రీజినల్ రీసర్చిలేబొరేటరి, హైదరాబాద్-(ద) 9, వారిపేర పంపవలెను. దరఖాస్తులతోపాటు యోగ్యతాపత్రముల నకళ్లు కూడ జతపరచి పంపవలెను. దరఖాస్తులు ఈ క్రింద సంతకము చేసినవారికి 1958 సం॥ జూన్ 7 వ తేదినాటికిగాని లేక అంతకుముందుగాని అందునట్లు పంపవలెను.

సం॥ యస్, హుస్సేన్‌జహీర్
రీజినల్ రీసర్చి లేబొరేటరి
హైదరాబాద్-(ద) 9.

30.5-58 శుక్రవారం సా॥ 2-30 గం॥
గొప్ప విడుదల.
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

వీరప్రతాప్

[తెలుగు]

తా॥ శివాజీగణేశన్- పద్మిని- కన్నాంబ- నంబియార్- తంగవేలు- రాగిని- పాలన్.

దర్శకత్వం:- టి. ప్రకాశరావు.

ఒకే వ్యయము:

దీపక్ మహల్ సికింద్రాబాద్. ప్యారడైజ్ హైదరాబాద్.

తదుపరి మార్పు:- రాజరాజేశ్వరి- వరంగల్, నవయుగ రిలీజ్.

(Trupix)

శుక్రవారం (30-5-1958) విడుదల

శ్రీ శక్తిఫిల్మ్స్ వారి

హౌరాబ్రిడ్జి

తా॥ మధుబాల- అశోక్‌కుమార్- మదన్‌పురి- సుందర్ కృష్ణకాంత్- ఓంప్రకాశ్.

సంగీతం: ఓ. పి. నాయర్.

నిర్మాతదర్శకులు: శక్తి సామంత.

రాయల్ హైదరాబాద్. లిబర్టి హైదరాబాద్.

Trupix జగన్ పిక్చర్స్ రిలీజ్

శ్రీ నీలం సంజీవరెడ్డి 46వ జన్మదినోత్సవాలు

మచిలీపట్నం, మే 26

కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘాలయ ఆవరణలో ప్రత్యేకముగా నిర్మింపబడిన పందిరిలో ఆంధ్రుల అభిమాన నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 46 వ జన్మదినోత్సవము 19వ తేది ఉదయం అతివైభవముగా జరుపబడెను. నెహ్రూ, గాంధీ, బోసు, రంగా, పట్టాభి మొదలైన రాజకీయ నాయకుల పటములతోను, తోరణములతోను పందిరి అలంకరించబడెను. కృష్ణాజిల్లాలోని అన్ని ప్రాంతముల నుంచి కాంగ్రెసువారు తదితరులు విచ్చేసిరి.

ఆ రోజున ఉదయము హైదరాబాదునుంచి శ్రీ సంజీవరెడ్డి ప్రయాణము చేయుచారిలో పెద ఓగిరాల, ఉయ్యూరు, 46 జతల యెడ్లతో మంటాడలో ఊరేగింపు, కనుమూరు, నిమ్మకూరు, నిడుమోలు, తరకటూరు, గూడూరు గ్రామాలలో ప్రజలు తండోపతండములుగావచ్చి శ్రీ సంజీవరెడ్డిని సందర్శించి పూలమాలలువేసి గౌరవించినారు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు ఆఫీసులో నాగస్వర కోవిద శ్రీ దాలిపర్తి పిచ్చిహరి నాదస్వర వాద్యముతో కార్యక్రమము ప్రారంభించబడెను. జన్మదినోత్సవము సనాతన పద్ధతిని వేదోక్తముగ జరుపబడెను. జన్మదినోత్సవ పూజఅయిన తరువాత 46 మంది శ్రీ సంజీవరెడ్డి నూతన ఖద్దరు వస్త్రములు సమర్పించిరి. వచ్చిన వారందరికి మామిడిపండ్లు పంచిపెట్టబడెను. శ్రీ సంజీవరెడ్డి సమక్షములో జన్మదినోత్సవ ఆశీస్సు పద్యములు చదువబడెను. తరువాత ముఖ్యమంత్రి బందరు లౌనువోలులో జరుగు కృష్ణాజిల్లా మరియు రాష్ట్ర ఉపాధ్యాయుల సమావేశములో పాల్గొనుటకు బందరు పార్లమెంటుసభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావుతో కలసి బయలు దేరివెళ్లిరి. ఉపాధ్యాయుల మహాసభకు శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించిరి. శ్రీ నీలం సంజీవరెడ్డిసభను ప్రారంభించిరి.

సాయంత్రం శ్రీ నీలం సంజీవరెడ్డిని శ్రీ పిడతల రంగారెడ్డిని రహదారి బంగళానుంచి ప్రత్యేకముగా అలంకరించి 46 జతల యెడ్లతో పూన్చిన రథమున మునిసిపల్ పార్కువరకు ఊరేగించిరి.

ఊరేగింపు అనంతరము రాత్రి బందరు మునిసిపల్ పార్కులో బహిరంగసభ జరిగెను. డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య అప్పస్థచే రాకపోవుటచేత శ్రీ పిడతల రంగారెడ్డి బహిరంగసభకు అధ్యక్షత వహించిరి. అనేకమంది శ్రీ సంజీవరెడ్డి సేవను ప్రశంసిస్తూ పద్యములు చదివిరి. తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం, తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు, తూర్పు కృష్ణా రైతు వ్యవసాయ కూలికాంగ్రెసు మొదలగు 46 సంఘములవారిచే సన్మానపత్రములు సమర్పించబడెను. బహిరంగ సభకు సుమారు 25 వేలమంది ప్రజలు వచ్చిరి. శ్రీ సంజీవరెడ్డి 2 గంటలు ఉపన్యసించిరి.

పామర్రులో

శ్రీ భారతి సమితి ఆధ్వర్యమున శ్రీ నీలం సంజీవరెడ్డి జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు, శ్రీ దాగంటి శరభశాస్త్రి. శ్రీ సంజీవరెడ్డి జీవిత విశేషములను గురించి మాట్లాడారు. అనేక జన్మదినోత్సవములను జరుపుకొనుటకు భగవంతుడు శ్రీ సంజీవరెడ్డికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యముల నొసగగలందులకు ప్రార్థన చేశారు.

ఖమ్మంలో

ఖమ్మం సాహిత్య సమితి సభ్యులు ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 46 జన్మదినోత్సవ సందర్భంలో జిల్లాకాంగ్రెసు కార్యాలయములో సమావేశం జరిపినారు. బీద పిల్లలకు మిఠాయి, పుస్తకములు పంచిపెట్టబడినవి.

సాయంత్రంజరిగిన సాహితీమిత్రుల సమావేశంలో స్థానిక సాహితీమిత్రులు శ్రీయుతులు కొలిపాక, మోజంజాలీ, ఆనందరావుదినకర్ తదితరులుగూడా పాల్గొన్నారు.

సమితి సమావేశకర్త శ్రీ హీరాలాల్ మోరియా శ్రీ సంజీవరెడ్డి ప్రతిభను కొనియాడుతూ కొద్ది సంవత్సరాలలోనే వారు అశేష ప్రజాహృదయాలను చూరగొన్నారనీ ప్రత్యేక వ్యక్తిత్వంగల ఆదర్శపాత్రుడైనమహనీయుడుఅనిపేర్కొన్నారు.

ప్రార్థనాగీతంతో సమావేశం ముగింపబడినది.

ధూళ్‌పేటలో ఎ. పి. సి. సి. కార్యవర్గ సభ్యుడు శ్రీ కె. రాంరెడ్డి ఆధ్వర్యాన హరిజన వసతిగృహ రాత్రి పాఠశాల ప్రారంభింపబడింది. శ్రీ వి. ఎన్. పట్వారీ అధ్యక్షుడుగా హరిజన సేవాసమితికూడా ఏర్పాటు చేయబడింది.

జంతువును పెట్టి పంపి తిరిగి రప్పించే ఉపగ్రహం

అమెరికా యత్నం

వాషింగ్టన్, మే 26

జంతువును పెట్టి కృత్రిమ ఉపగ్రహం పంపటానికీ, చంద్రగ్రహం అద్దరికి వెళ్లి అన్వేషణ జరిపే రాకెట్ పంపటానికి అమెరికా యోచిస్తున్నది. ప్రజాపతి నిధులసభ శాలూకు అప్రాప్రియేషన్ల కమిటీ విడుదలచేసిన విచారణాంశాలను బట్టి ఈ విషయం తెలియవచ్చింది.

జూలై 1వతేదీతో ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి రక్షణ శాఖకు 40,000 మిలియన్ల డాలర్ల బడ్జెట్ ప్రతిపాదనలను సమర్థిస్తూ ఈ కమిటీ ఎదుట రక్షణ శాఖాధికార్లు ఇచ్చిన సాక్ష్యంలో ఏప్రిల్ 23వ తేదీన ఈ విషయాలు వెల్లడించారు.

వచ్చే సంవత్సరంలోపలనే జంతువును పెట్టిన క్షిపణినిగాని, కృత్రిమ ఉపగ్రహాన్నిగాని అంతరిక్షంలోకి పంపటానికి పథకాలు ఏర్పాటు చేయబడినవి. ఆ జంతువు తిరిగి సురక్షితంగా భూమికి తిరిగి రాగలదన్న నమ్మకం ఉన్నది.

12, 15 నెలల్లో కృత్రిమ ఉపగ్రహంలో ఒక కోతి (చింపాంజీ)ని పెట్టి పంపాలని అమెరికన్ శాస్త్రజ్ఞులు అనుకొంటున్నారు.

ఈ ఉపగ్రహంలో జంతువు ఏమి చేసేది, భూమిమీదనుంచి చెప్పినమాట అది ఎట్లా వినేది అంతరిక్షయానంలో దాని పరిస్థితి ఎట్లా ఉండేది కనిపెట్టటానికి ఉపగ్రహంలో కెమెరాలు, తదితర పరికరాలు అమర్చి ఉంటవి.

వచ్చే ఏడాదిలో మనిషిని ఉగపర్చి హంలో పంపాలంటే అతడు పదిలంగా భూమికి తిరిగి రాగలడనుకోటానికి గట్టి ఆధారాలు ఇంకా లభించలేదు.

చంద్రగ్రహం అద్దరిని ఎట్లాఉండేది తెలుసుకోటానికిగాను కెమెరాలు అమర్చిన చంద్రమండల ఉపగ్రహాలను పంపాలని అమెరికా యోచిస్తున్నది. కెమెరాలు తీసిన చిత్రాలను భూమికి పంపే పరికరాలు ఈ ఉపగ్రహాలలో ఏర్పాటు చేస్తారట.

చంద్రమండలం చుట్టూ తిరిగే ఉపగ్రహం విజయం గురించి అమెరికా 50-50 నమ్మకంతో ఉన్నదన్నారు. ఈ చంద్రమండలాన్వేషణ సందర్భములో నరాసరి ఆ గ్రహంమీదనే దిగే ప్రయత్నమేదీ జరగదట.

పంపిన చోటకువెళ్ళి అక్కడి ప్రదేశ స్వభావం తెలుసుకువచ్చే ఉగ్రహాలను గురించి కూడా ఈ సంఘం వారు చిన్నారు. 200 లేక 300మైళ్ల ఎత్తుకుపోయి అక్కడినుంచి భూమిపై ఉపరితల స్వభావం తెలుసుకొని రావటానికి కెమెరాలు అమర్చి వీటిని ప్రయోగిస్తారు.

ముడిఉన్ని, ఉన్నికండెల దిగుమతి

వాడకందార్లకు ముందుగానే లైసెన్సులు

న్యూఢిల్లీ, మే 26

1958 అక్టోబరునుంచి 1959 మార్చి వరకూగల లైసెన్సింగు కాలంలో ముడిఉన్ని, ఉన్నికండెలు వాడకందార్లకు వాటిని దిగుమతి చేసుకోడానికి ముందుగా లైసెన్సులు మంజూరు చేయడానికి వాడకందార్ల వర్గంనుంచి వచ్చినదరఖాస్తులను పరిశీలించడానికి భారతప్రభుత్వంనియమించినది ఉన్ని వస్తువుల ఉత్పత్తి కార్యక్రమానికి అంతరాయంలేకుండా యీ చర్యతీసుకోబడింది. ఈవిషయం భారత ప్రభుత్వ అసాధారణ గెజిటులో ప్రకటించబడింది.

ఈ ప్రకటనను పురస్కరించు కొని జారీచేయబడే లైసెన్సులు 1958 సెప్టెంబరు 30వతేదీ తర్వాతనే దిగుమతులకు చెల్లుతాయి.

వాడకందార్లు నిర్ణీత దరఖాస్తు ఫారములను పూర్తిచేసి 1958 జూలై ఆఖరులోగా బొంబాయిలోని ఎగుమతి, దిగుమతుల జాయింటు చీఫ్ కంట్రోలరుకు పంపాలి.

వడదెబ్బ వల్ల మృతి

(స్వ వి) మహబూబునగరు, మే 26

జానంపేట గ్రామంలో గత రెండు దినముల క్రితము సాయన్న అను వ్యక్తి వడదెబ్బవల్లచనిపోయినట్లు తెలిసింది. ఇతడు ప్రతిదినం యింటిని కట్టుకొనుటకు ఎండలో పనిచేయుటవల్ల ఈ వడదెబ్బ తగిలిందట.

మున్నూరుకాపు ప్రముఖుని మృతి

తోగిపేట, మే 26

అందోలు తాలూకా మున్నూరుకాపుసంఘం ఉపాధ్యక్షులు శ్రీ కూర రామయ్య ఈనెల 18వ తేదీన హృద్రోగమువలన మహాన్మరణము చెందిరి. ఆయన వయస్సు 42 సంవత్సరాలు. వీరికి ఇద్దరు కుమారులు గలరు. తాలూకా కార్యకర్తలు సమావేశమై సంతాపతీర్మానము కావించిరి.

పాఠశాలా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం

సమాజ వికాస కార్యక్రమ జాతీయ మహాసభ చర్యలు

మౌంటుఆబూ, మే 26

పాఠశాలా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్నభోజన సౌకర్యాలు కల్పించడం అవసరమని సమాజ వికాసవ్యవహారాల జాతీయ సమావేశంలో ఉద్ఘాటించబడింది. మద్రాసు, కేరళరాష్ట్రాలలో యీ సౌకర్యం యిప్పటికే అమలులోఉన్నదనీ, ఆకార్యక్రమం అజ్మాయిషీ పంచాయితీలకుగాని సమర్థమైన స్వచ్ఛంద సంస్థలకుగానిఅప్పగించాలనీ అందుకవసరమయిన ధనాన్ని స్థానిక ప్రజలు వస్తురూపంలోగాని, ధనరూపములోగాని సేకరించాలని యిందు నిమిత్తం ప్రత్యేకంగా కొంత పంట భూమిని గ్రామప్రజలు ఇందుకుకేటాయించి దానిమీదవచ్చే ధనాన్ని ఇందుకుపయోగించాలని యీ సమావేశంలో సూచించబడింది.

గ్రామ పాఠశాలలలో విద్యార్థులు హాజరుకావడం చాల తక్కువగాఉన్నదనీ, చదువుకొనే వయస్సురాని పసిపిల్లలకు ఆటకేంద్రాలుండాలనీ అప్పుడు పెద్దపిల్లలు బడికిరావడానికి అవకాశం ఉంటుందనీ సూచించబడింది.

బాలికలను ఎక్కువ మందిని పాఠశాలలకు రప్పించడానికి హాజరయిన వారికి బహుమతులు యిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాలనీ, పాఠశాల భవనాల నిర్మాణాన్ని నిరుత్సాహపరచరాదనీ అయితే సిబ్బందీ, పుస్తకాలు బోధనా పరికరాలకు ప్రాధాన్యం యివ్వాలనీ సిఫారసు చేయబడింది.

గ్రామ పాంతాలలో మహిళాశిక్షణ సంక్షేమం ఒకేసంస్థకు అప్పగించాలనీ కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ సభ్యురాలు శ్రీమతి అచ్చమ్మా ముత్తాయ్ అన్నారు.

ఇద్దరుహరిజనమంత్రులు

మైసూరు మంత్రిమండలిలోకి తీసుకొనబడినందుకు ప్రశంస

హైదరాబాద్, మే 26

మైసూరు ముఖ్యమంత్రి బి.డి. జట్టి తన మంత్రివర్గంలోకి ఒకహరిజన మంత్రిని, ఒక ఉపమంత్రిని తీసుకొన్నందుకు తెలంగాణా అరుంధతీయ మహాసభ వర్కింగ్ కమిటీ ఆతని ఉదారతను ప్రశంసించింది. ఈ ఇద్దరు ఎన్. రాచయ్య, బి. సవలింగప్ప.

శ్రీ ఎం.ఎస్. రాజలింగం

హైదరాబాద్, మే 26

పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో కార్మికశాఖ డిప్యూటీ మంత్రిగా పనిచేసిన శ్రీ ఎం ఎస్. రాజలింగం నిన్న బొంబాయిమీదుగాయునైటెడ్ స్టేట్సుకు వెళ్ళారు. అక్కడ వీరు నాలుగు నెలలపాటు ఉండి కార్మిక వ్యవహారాలను పరిశీలిస్తారు.

ఉత్పత్తుల పెంపుదలకు చర్యలు

న్యూఢిల్లీ, మే 26

భారత దేశంలోని పరిశ్రమలలో ఉత్పత్తులను ప్రస్తుతయంత్ర పరికరాలతోనే నూటికి 20నుంచి 50 వంతులకు పెంపొందించడానికి అవకాశ మున్నదనిఐక్యరాజ్య సమితి సాంకేతిక సహాయ ప్రవీణుడు డాక్టర్ విలియం, ఆర్. పాబ్స్‌టు భారత దేశంలోని 50 పరిశ్రమల విషయంలో జరిపిన పరిశీలనలనుబట్టి తేలింది.

భారతప్రభుత్వం కొత్త శాస్త్రీయ విధానాల ప్రయోజనాలను గుర్తించింది. భారతీయ గణాంక వ్యవహారాలసంస్థ ద్వారా భారత ప్రభుత్వం విదేశప్రవీణులను రప్పించి ఈ విధానాల నిర్వహణలో పరిశ్రమలకు, సిబ్బందికి శిక్షణ యిప్పిస్తోంది ఇంతేగాక కలకత్తా, బెంగుళూరు, బొంబాయిలలో వస్తువుల నాణ్యత నిర్ణయ శాఖలు ఏర్పాటు చేయబడ్డాయి.

మీరాలం చెరువుకట్టమీదినుండిపడి గాయాలు

హైదరాబాద్, మే 26

మీరాలం చెరువుకట్టమీద సైకిలు తొక్కుతున్న ఒకకుర్రవాడుప్రమాదవశాత్తు కట్టమీదనుండి పడినందున గాయాలు తగిలాయి. ఆతడు ఆసుపత్రిలో చేర్పబడినాడు.

చెరువులో యీదుతున్న మరొకుర్రాడు సైకిలుమీదనుండి చెరువులోకి దూకి డైవ్ యీత యీదాలన్న కోరికతో సైకిలు త్రొక్కుతున్న కుర్రవానిని ఆపవలసిందిగా కేకవేశాడు. సరేనని కుర్రవాడు సైకిలాపాడు. ఈతకొట్టే కుర్రవాడు సైకిలుమీదఎక్కి చెరువులోకి దూకాడు. కానిఆవూపుకు సైకిలు పట్టుకున్న కుర్రవాడుమాత్రం వెనుకకు తూలి కట్టనుండి క్రింద పడ్డందున గాయాలు తగిలాయి.

నాల్గవతరగతి ఉద్యోగుల కొత్త కార్యవర్గం

అధ్యక్షుడుగా ముర్తుజా ఎన్నిక

హైదరాబాద్, మే 26

నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘానికి శ్రీ ముర్తుజా అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు. మిరాజ్ సూఫి ముఖ్యఉపాధ్యక్షుడుగా, ప్రొ॥ సి. ఏ. ఆడం, ఆర్. కృష్ణమూర్తి, మహబుద్దీన్, బి. గోపాల్ ఉపాధ్యక్షులుగా, జానకీప్రసాద్, వి. భద్రయ్య ప్రధాన కార్యదర్శులుగా కె, ఎల్. ఎన్. శర్మ, మహ్మద్ మౌలానా, మహబూబ్ అలీ, సి. పాచ్. రాఘవయ్య సంయుక్త కార్యదర్శులుగా రామస్వామి, మహ్మద్ ఇస్మాయిల్ కోశాధ్యక్షులుగా ఎన్నికైనారు.

దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశం

జూన్ 1, 2 తేదీలలో ఉదకమండలంలో

హైదరాబాద్, మే 26

దక్షిణ జోనల్ కౌన్సిల్ జూన్ 1, 2 తేదీలలో ఉదకమండలంలోసమావేశమౌతుంది. కేంద్ర హోంమంత్రి పంత్ అధ్యక్షతవహించే ఈసమావేశములో ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలప్రతినిధులుపాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్‌నుండి ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి, మంత్రులు శ్రీకళావెంకటరావు, శ్రీకె.వి రంగారెడ్డి, చీఫ్ సెక్రటరీ పాయ్ ఈసమావేశానికి హాజరవుతారు.

సమష్టి రిజర్వుపోలీసుదళం విషయమైవచ్చిన ప్రతిపాదనను ఈసమావేశం పరిశీలిస్తుంది.

దేశంలో అత్యవసర పరిస్థితి

ప్రకటించాలని ప్రజా సోషలిస్టు పార్టీ వార్షికసభలో ఒక సూచన

పూనా, మే 26

పది సంవత్సరాల వరకు దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించి దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్టతల నివారణకుగాను అన్ని పార్టీల ప్రతినిధులతో కూడుకొన్న జాతీయ అవసర సమితిని ఏర్పరచి ప్రభుత్వాన్ని చేపట్టవలసినదిగా ప్రజా సోషలిస్టు పార్టీ కోరాలని పార్టీ నాల్గవవార్షిక సమావేశంలో రెండవరోజు ఒక సూచన చర్చకు వచ్చినది.

పార్టీచైర్‌మన్ గంగాచరణ సిన్హా సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈఉదయం సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులంతా పి: ఎస్, పి. నాయకత్వము ఏవిధమైన సందిగ్ధతా లేని నుస్పష్ట విధానాన్ని నిర్ధారిస్తూ ధైర్యముగా నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థించారు. ప్రజాసోషలిస్టుపార్టీ దానికాళ్ళమీద అది స్వయంప్రతిభతో నిలబడవలసినతరుణం వచ్చిందని గుర్తించాలనీ కాంగ్రెసుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులతోగాని కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా కాంగ్రెసుతోగాని పి.ఎస్.పి. చేతులు కలుపరాదనీ వారు వాదించారు. రాజకీయావసరాల దృష్ట్యా పి.ఎస్.పి అటు కాంగ్రెసుతోగాని ఇటు కమ్యూనిస్టులతోగాని స్థానిక మైత్రిని కూడా ఏర్పరచుకోరాదని ప్రతినిధులు కోరారు.

తీర్మాన ప్రతిపాదకులు శ్రీ గోరే సాయంత్రం జరిగే సమావేశంలో సవరణలకు సమాధానాలిస్తారు.

పరుచూరులో అగ్నిప్రమాదం

ఒక బాలునిమృతి: 850 యిండ్లుదగ్ధం! రు. 2 లక్షల ఆస్తి నష్టం

గుంటూరు, మే 28

చీరాలకు సమీపంలోగలపరుచూరు గ్రామంలో శనివారంనాడు సంభవించిన ఘోరమైన అగ్నిప్రమాదములో 845 మట్టియిండ్లు, 4 భవనాలు, రెండు పొగాకు గోదాములు భస్మీపటలమైనవి. రు. 2 లక్షల విలువైన ఆస్తినష్టం సంభవించి ఉంటుందని అంచనా వేయబడింది. ఏడేండ్ల బాలుడొకడు కాలిచనిపోయాడు.

ట్యూనీషియాలో అత్యవసర పరిస్థితి

అధ్యక్షులు బుర్జీబా ప్రకటన

ట్యూనిస్, మే 26

దేశమంతటా అత్యవసర పరిస్థితి ట్యూనీషియా అధ్యక్షులు బుర్జీబా ప్రకటించాడు.

ఈ ప్రకటన ద్వారా ప్రాంతీయ గవర్నర్‌లకు విస్తృతాధికారాలు ఇవ్వబడినవి.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ జూన్ 24న సమావేశమైనప్పుడు వేనాల బోర్డులపై హనుమంతరావు కమిటీ నివేదికను పరిశీలిస్తుందని తెలుస్తున్నది.

నేటి రాత్రి నేటి రాత్రి

జూపిటర్స్

"ఉత్తమ ఇల్లాలు"

[తెలుగు]

తా॥ జెమినీగణేశన్. కె. సావిత్రి, ఎమ్. ఎన్. నంబియార్, జి. వరలక్ష్మి, ఎమ్. కె. రాధ, తంగవేలు, ఎమ్. సరోజ & బి. వి. సరోజ.

దర్శకత్వం: ఎ. ఎస్. ఎ. స్వామి. సంగీతం: జి. రామనాథన్.

ఒకే వ్యయము:

మినర్వా సికింద్రాబాద్. రహత్ మహల్ హైదరాబాద్.

నేడు 2 ఆటలు: 6-0 మరియు 9-30 గం॥

(Cima) రాజశ్రీ విడుదల.

22 వ సంయుక్త వారం

ఫిల్మిస్థాన్ వారి

'తుమ్‌సా నహీ దేఖ్'

(హిందీ)

తా॥ షమ్మికపూర్, అమితా, ప్రాణ్, బి. యం. వ్యాస్.

దిల్ షాద్ - హైదరాబాద్.

మరియు:- భారతి - ఉస్మానాబాద్. అశోక్ - నిజామాబాద్. భగవత్ చిత్రమందిర్ - హింగోళి.

Cima ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

గురువారం [29-5-1958] గొప్ప విడుదల

ముక్తి ఫిల్మ్స్ వారి

సౌరాష్ట్ర చంద్రగుప్త

తా॥ భారత్‌భూషన్- నిరూపరాయ్- లలితపవార్- చిత్రటాకీస్ - సికింద్రాబాద్.

Trupix శ్రీ సినిరాల్పో రేపన్ విడుదల

8 వ సంయుక్త వారము.

పొన్నలూరి బ్రదర్సు వారి..... శోభ

నటనటులు: అంజలీదేవి... ఎన్.టి.రామారావు... రాజసులోచన... ముక్కామల... రేలంగి

రీగల్ టాకీస్ హైదరాబాదు. & చిత్ర టాకీస్ సికింద్రాబాదు. & మార్కండేయ వరంగల్.

(CIMA) పూర్ణా రిలీజ్.

Edited, Printed Published by N. Narotham Reddy M.A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad(AP)